






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 3, సెప్టెంబర్, 2025



## మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
# వేగంగా పూర్తయ్యేలా చర్యలు

- రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్
- అధికారులు లబ్దిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి
- కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి



ఖమ్మం రూరల్ సూర్య (మేజర్‌న్యూస్) : జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. 2వ పేజీలో...





- బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించనున్న సీఎం
- దామరచర్లలో భారీ బహిరంగ సభ
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఇక్కడినుండే శంఖారావం పూరించనున్న సీఎం

# నేడు చంద్రుగొండకు సీఎం రేవంత్ రాక

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని బెండలపాడు గ్రామంలో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించినట్లు స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ తెలిపారు. మంగళవారం ఆయన బెండలపాడు అదేవిధంగా బహిరంగ సభ జరిగే ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోనే బెండలపాడు గ్రామంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి పాల్గొన్నట్లు తెలిపారు. 2వ పేజీలో...




2లో

# నిర్మించి నిరుపయోగమే...!

ప్రారంభోత్సవానికి నోచుకోని వైనం...

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆయుష్ శాఖ తరపున నిర్మించిన ఆరోగ్య స్వస్థత కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోక నిర్మించి నిరుపయోగంగా ఉంది. ఈ భవనాన్ని సుమారు రెండు సంవత్సరాల క్రితం ఆయుష్ శాఖ తరపున నిర్మించారు. కానీ ఇందులో నేటి వరకు ఎటువంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఇది నిరుపయోగంగా మారింది. ఆయుష్ వైద్యశాల ప్రక్కన ఉన్న స్థలంలో ఈ భవనాన్ని నిర్మించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య స్వస్థత కోసం యోగా శిక్షణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. యోగ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, యోగాభ్యాసం పెంపొందించుకునేందుకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులను కూడా ప్రభుత్వం నియమించింది.

## ఆది కర్మయోగి అభియాన్ పథకం
# గిరిజనులకు వరం

భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)- ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆది కర్మయోగి అభియాన్ పథకం ఏజెన్సీ మారుమూల గిరిజనుల సంక్షేమం కోసమే నని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో మండల, బ్లాక్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశలో పాల్గొని కలెక్టర్ మాట్లాడారు.ఆ ది కర్మయోగి అభియాన్ పథకం గిరిజనులకు ఒక వరం లాంటిదని ఆ పథకం గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వము ప్రవేశపెట్టిందని, గిరిజనులకు ఆ పథకం వర్తింప చేయుటకు అధికారులు గ్రామాలలోకి వెళ్లి గిరిజనులకు ఆ పథకంపై అవేర్నెస్ కల్పించాలన్నారు.గిరిజనులు వారి ఆచారాలు, జీవన శైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ఆ గిరిజనులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు గిరిజనులకు చే రే వరకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. 2వ పేజీలో...



2లో

## సీఎం పర్యటనకు పటిష్టమైన బందోబస్తు

ఎస్పీ రోహిత్ రాజు

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



7లో

# నేడు చంద్రుగొండకు సీఎం రేవంత్ రాక

మొదటి పేజీ తరువాయి

వారితో పాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు రేవంత్ రెడ్డి 12 గంటలకు మహబూబ్నగర్ నుండి హెలికాప్టర్లో బయలుదేరి రెండు గంటలకు చంద్రుగొండ చేరుకుంటారని అనంతరం అక్కడి నుండి మండలంలోని ప్రధాన సెంటర్లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి బెండల పాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతున్నట్టు తెలిపారు. అనంతరం అక్కడినుండి నేరుగా దామరచర్ల బహిరంగ సభ ప్రదేశానికి చేరుకొని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బహిరంగ సభ ప్రదేశంలో ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. బహిరంగ సభకు దాదాపు లక్ష మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరు కానట్లు ఎమ్మెల్యే ఆదినారాయణ తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభను కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కలిసి విజయవంతం చేయాలని కోరారు.

# నిర్మించి నిరుపయోగమే...!

మొదటి పేజీ తరువాయి

ఈ ఆరోగ్య స్వస్థత కేంద్రం ప్రారంభమైతే మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ భవనం చుట్టూ ప్రక్కల పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం ఈ భవనం నిరుపయోగంగా మారడంతో విషపురుగులకు నిలయంగా మారింది. ఈ కేంద్రం నిర్వహణపరంగా యోగాసన శిక్షణ సేవా కార్యక్రమాలు కొనసాగేలా ఉప ముఖ్యమంత్రి, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వరంగల్ ఆయుష్ ఆర్ డి డి బంటు ప్రమీల దేవి వెంటనే స్పందించి తగిన విధంగా కేంద్రం సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# సీఎం పర్యటనకు పటిష్టమైన బందోబస్తు
## ఎస్పీ, రోహిత్ రాజు



**చంద్రుగొండ,సూర్య (మేయర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. చంద్రుగొండ మండలంలో బుధవారం జరగబోయే కార్యక్రమానికి బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు, సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ లో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను చేశారు. సుమారుగా 1200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. బుధవారం వీఎం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూర్, జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా కొత్తగూడెం నుండి వీఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్, తల్లాడ, కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసులు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించి, వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆది కర్మయోగి అభియాన్ పథకం గిరిజనులకు వరం




మొదటి పేజీ తరువాయి

గిరిజన యువతి,యువకులు, మహిళల సహాయంతో అధికారులు గిరిజన గ్రామాల్లోకి వెళ్లి మౌలిక వసతులు కల్పించాలని ఆయన సూచించారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లవ్లీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్వాడి పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి కావలసిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించుకొని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్స్ చెప్పింది ప్రతి అంశం మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ స్థాయి వారు శిక్షణ పొందే వారు శ్రద్ధగా విని గ్రామములో తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రతి శాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి కనబరచకుండా ప్రత్యేక శ్రద్ధతో అమలుచేసి ప్రతి ఒక్క గిరిజనులకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఐటీడీఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్ ద్వారా విడుదల అయ్యే సంక్షేమ పథకాలు గిరిజన గ్రామాలలో అమలవు తున్నాయని,ఈ పథకాలు గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందించి వారి సంక్షేమానికి కృషి చేస్తున్న అధికారులు గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, ఈ పథకాలు ప్రతి గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి సంక్షేమానికి లబ్ధి చేకూరేల మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ఆది కర్మయోగి అభియాన్ అనే కొత్త కార్యక్రమం అమల్లోకి తీసుకువచ్చిందని, ఈ పథకాలు గ్రామములో విస్తృతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా కొన్ని శాఖలను గుర్తించి వారికి స్టేట్ లెవెల్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, ఫారెస్ట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, రూరల్ వాటర్ డిపార్ట్మెంట్ శాఖల అధికారులు గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఇక్కడ మూడు రోజులు శిక్షణ అందిస్తారని, శిక్షణ తీసుకున్న అధికారులు ఈనెల 9, 10 తేదీలలో గ్రామాలలో పర్యటించి గ్రామంలోని ఎన్జీవోస్ సహకారంతో వ్యక్తిగత కమ్యూనిటీ పరంగా బెనిఫిట్స్ గురించి గిరిజన ప్రజలకు తెలియజేసి వారి సంక్షేమానికి పాటుపడే విధంగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి ముందుకు తీసుకొని పోవాలని ఆయన అన్నారు.ఆది కర్మయోగి అభియాన్ పథకం మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 130 గ్రామాలలో పగడ్బందీగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలతో పాటు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాలలో బ్లాక్ లెవెల్ అధికారులు చేపట్టవలసిన కార్యాచరణ గురించి శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు,జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, సలీం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 4న ఇల్లందులో జరిగే తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టేకులపల్లి మండల ఆశా వర్కర్స్ యూనియన్, మండల జనరల్ బాడీ, సమావేశం హైమావతి అధ్యక్షతన జరిగిన సభలో, అబ్దుల్ నబి మాట్లాడుతూ ఆశా వర్కర్ల జిల్లా మహాసభలు సెప్టెంబర్ 4న ఐత ఫంక్షన్ హాల్ లో ప్రారంభిస్తారని, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పీ జయలక్ష్మి , జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ జే రమేష్, కే బ్రహ్మాచారి, ఆశా నేతలు ఎం వి. అప్పారావు, ధనలక్ష్మిలు పాల్గొని ప్రసంగిస్తారని, ఆశా వర్కర్ ల



సమస్యలపై చర్చించి, భవిష్యత్ పోరాట కార్యక్రమాల రూపకల్పన ,చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైమావతి, బదావత్ విజయ, వాంకుడోత్ లక్ష్మీ, సుగుణ, లక్ష్మీ, చైతన్య, సీతాదేవి, శిరోమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..




### ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయం వద్ద మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఆర్ రవిచంద్ర ఆధ్వర్యంలో 77 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరం అవుతాయని వైద్యులు తెలిపారు. ఉచితంగా కంటి ఆపరేషన్‌లు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ క్రమంలోనే లయన్స్ క్లబ్ చే నిర్వహిస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ధారా యుగంధర్, మల్కారం మాజీ సర్పంచ్ కొనుసోతురూప్ సింగ్, క్లబ్ కార్యదర్శి రాచూరి వేణు, సభ్యులు పసుమర్తి రామభద్రం, బిఆర్ఎస్ నాయకులు పాశం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పులిసైదులు ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు




### నివాళులు అర్పించిన కోరం లక్ష్మీ, ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులిసైదులు ఆధ్వర్యంలో బాలాజీనగర్ గ్రామపంచాయితి, సంజయ్ నగర్లలో వైయస్ఆర్ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి లక్ష్మీ, ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్ధంతికి స్వతహగా అన్నదానం నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులుకి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన ఒరవడి సృష్టించి, పేదప్రజల కోసం అహర్నిశలు పరితపించి వారి అభ్యున్నతికి కృషిచేసిన మహానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నాయకులు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, బండి ఆనంద్, దండుగుల శివ, యదల్లపల్లి అనసూర్య, పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, జాఫర్, కల్తీ పద్మ, మోకాళ్ళ వెంకటమ్మ, భుక్యా శంకర్, అక్తర్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ వైయస్సార్ వర్ధంతి



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండ బత్తుల ఉపేందర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమటం నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడ్డుకు బలహీన వర్గాలకు రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చారని, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ కందిమళ్ళ రామిరెడ్డి,మాజీ సర్పంచ్ పులసాని రామిరెడ్డి, తోట నాగయ్య,నర్సయ్య, ఆవుల రవి, పాములు, పాదూరి నర్సింహారెడ్డి, కారం శ్రీను, కొమరం శ్రీను ,దాట్ల శంకర్ రెడ్డి,మూసుకు వీరారెడ్డి, గొడుగు వెంకన్న,కార్యకర్తలు వైయస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# భార్యను హతమార్చిన భర్త

### పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నిందితుడు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రమైన బూర్గంపాడులో భార్యను భర్త హతమార్చటంతో తీవ్ర కలకలాన్ని రేపింది..భార్య ను హత మార్చడం పాటు నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితుడు లొంగిపోయిన సంఘ టన మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రంలోని పాముల సాహెబ్ వీధిలో నివసిస్తున్న ఆటోడ్రైవర్ శంషీర్ పాషా అలియాస్ చోటే బాబా ఇంటిలో భార్య మహిముధాబేగం అలియా స్ సోనీ(30)ను గొంతు నులిమి హత్య చేశాడు.అనంతరం స్థానిక పోలీసు స్టేషన్ లో లొంగిపోయాడు. బూర్గంపాడు ఎస్ఐ ప్రసాద్ హుటాహుటిన సంఘటన స్థలం వద్దకు చేరుకొని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపాడు మండల కేంద్రంలో మంగళవారం భార్యను హత్య చేసిన నిందితుడిని బూర్గంపాడు పోలీసులు అరెస్టు చేశారు. బూర్గంపాడు గ్రామానికి చెందిన షేక్ షంషేర్ పాషా అనే ఆటో డ్రైవర్ గత కొంతకాలంగా అప్పులు చేసి,నెల రోజుల నుండి ఏ పని చేయకుండా ఇంటి దగ్గరే ఉంటూ వృధా ఖర్చులు చేస్తున్నాడని, ఇలా ఎందుకు చేస్తున్నావ్ అని తన భార్య షేక్ మహి ముదా అడిగినందుకు కోపంతో ఆమె గొంతు నులిమి చంపేశాడని పేర్కొన్నారు. ఈ సంఘట నపై మృతురాలి తల్లి షేక్ సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసామని ఆయన అన్నారు.నిందితుడు షేక్ షంషీర్ పాషా ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో గేదలు మృతి



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని తిర్లాపురం గ్రామానికి చెందిన ఊకే శ్రీను, పూసం అనిల్ రైతులకు చెందిన 3 గేదలు మంగళవారం కరెంటు షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందగా రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న వెటర్నరీ గోపాల్, మిత్ర సిబ్బంది సుధాకర్, యూనిస్ పాషా పంచనామ నిర్వహించి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దహనసంస్కారలకు ఆర్థిక సహాయం



**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని పెరాయగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొంది ఉన్న నార్లపాటి నాగేశ్వరరావు(గ్యాంగ్) మృతి చెందారు. వారి దహన సంస్కారాల నిమిత్తం అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కట్రం స్వామి దొరచేతుల మీదుగా రూ 10 వేలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, బొడ్డపాటి ఉదయభాస్కర్, జుజ్జువరపు వెంకటేశ్వరరావు, అశోక్ కుమార్, మహేంద్ర, నార్లపాటి రాంబాబు, నార్లపాటి ఉదయ్ కుమార్, నార్లపాటి రవి,నార్లపాటి సూర్య భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర రెడ్డికి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్డులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదవాడుఎదుగుదలకై ఆకర్నిషలు కష్టపడిన నాయకుడు ఆయనని, పరిపాలనలో రాజశేఖర రెడ్డికి ముందు తరువాత అనే విధంగా పరిపాలించారని, ఆరోగ్యశ్రీతో ఎన్నో ప్రాణాలు కాపడారని ప్రజల గుండెల్లో ఆయన సంతకం ఎప్పటికీ పదిలంగానే ఉంటుందని పేర్కొన్నారు.

# గుండాల తండాలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని గుండాల తండాలో మంగళవారం సేవాలాల్ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత మానాల వెంకటేశ్వర్లు ను,అన్నదాన వితరణ దాత నునావత్ జగన్, లలిత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండాల తండా పెద్దలు, సేవాలాల్ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రాంగణంలో పచ్చని మొక్కలు నాటుట



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మర్కోడు జిల్లా పరిషత్, ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో ఏకో క్లబ్ మిషన్ లైఫ్ ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్, హెచ్ఎం అగ్గి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి 70 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి జయలక్ష్మి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** సీజనల్ వ్యాధులు పట్ల వైద్య అధికారులు, సిబ్బంది, ఆశాలు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి జయ లక్ష్మి అన్నారు. మంగళవారం బూర్గంపాడు మం డలం మోరంపల్లి బంజర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన ఆశాడేలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యు లు,వైద్య సిబ్బంది,ఆశాలు వ్యవహరించాలని ఆమె అన్నారు. ఎం.ఎల్.హెచ్.పి., ఏ.ఎన్.ఎం., ఆశా లకు సీజనల్ వ్యాధుల సమయంలో తీసు కొనవలసిన జాగ్రత్తల పట్ల తగు సూచనలు ఆ మె చేశారు. ఈ కార్యక్రమములో పి.హెచ్.సి. వై ద్యాధికారిణి డా.యం.లక్ష్మీ సాహితి, సి.హెచ్.ఓ. లు ఎన్.విజయ, బి.సోమ్లా,ఆర్.రమణ, బి.వెంకట నరసమ్మ, యం.పి.హెచ్.ఎస్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్‌కు నివాళులు అర్పించిన ఇబ్రహీం



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)–** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ స్వర్గీయ వై రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్ లోని ఆయన విగ్రహానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని అన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆర్థిక ఇబ్బందుల్లో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నటువంటి పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని అన్నారు. అదేవిధంగా 108 సేవలను గ్రామ గ్రామాల్లో విస్తరింపజేసి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేశారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి లక్షలాదిమంది విద్యార్థులను విద్యావంతులను చేశారని కొనియాడారు.

# నానో యూరియాపై రైతులకు అవగాహన

## జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీని మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సందర్శించి యూరియా లభ్యత, విక్రయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా, నానో డి.ఎపి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. నానో ఎరువుల వాడకం ద్వారా రైతులకు ఎరువుల ఖర్చులు తగ్గడం,పంటలకు మెరుగైన పోషకాలు, అందడం నేల ఆరోగ్యం కాపాడుకోవడం అంటే ప్రయోజనాలను వివరించామన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి నానో ఎరువులను వినియోగిస్తే అధిక ఉత్పాదకతతో పాటు నేల పలవంతత కూడా కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్, ఏఈఓ వంశి, విజయ్,కాంతారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్క దాడిలో పలువురికి తీవ్ర గాయాలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల ప్రజలు కుక్కల స్వర విహారం కు బయందోళన చెందుతున్నారు.ప్రభుత్వ వైద్యుడు రేవంత్ తెలిపిన వివరాల మేరకు.. కుంజ రవితేజ, మోకాళ్ళ సురేష్, స్వామి, పలువురు పిచ్చికుక్క దాడిలో ఒక్కరోజే పదిమందికి త్రీవ గాయాలయ్యాయి. వెంటనే స్థానిక పిహెచ్సి కేంద్రంకు వచ్చి ప్రధమ చికిత్స చేయించుకున్నారు.

# కెసిఆర్ జోలికి వస్తె ఊరుకునే ప్రసక్తే లేదు





- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే పనిగా పెట్టుకుంది
- ప్రజలను డైవర్ట్ చేయడానికే కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**అశ్వారావుపేట ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరపాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు సూచనలతో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం,రాజమండ్రి హైవేపై కూర్చొని నిరసన తెలిపారు. తొలుత రింగు సెంటర్ లోని తెలంగాణ తల్లి, డా.బీర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ 14సం. కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10సం.తెలంగాణ ప్రజలను కడుపున పెట్టుకొని పరిపాలన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చెయ్యలేక పరిపాలన చేతకాక ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో ప్రజలను డైవర్ట్ చేయడంకోసం కెసిఆర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. తమ నియోజకవర్గానికి పెద్దవాగు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి రైతులకు నీళ్ల ఇవ్వాలనే సోయి లేదనీ అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులు పూర్తి చెయ్యడం చేత కాదని విమర్శించారు. రాహుల్ గాంధీ సిబిఐ అనేది బీజేపీ పార్టీకి తొత్తులా వ్యవహరిస్తుందని అంటుంటే అదే పార్టీ ముఖ్యమంత్రి మాత్రం సీబీఐ మీద ప్రేమ వెదజల్లు తున్నారన్నారు. స్థానిక ఎన్నికలు వస్తున్న తరు ణంలో ముఖ్యమంత్రి బీజేపీ సహా యంతో కావాలని కెసిఆర్ ని బద్నాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కొట్లాట కొత్తేమీ కాదని కెసిఆర్ జోలికొస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను, ముఖ్యమంత్ర్ రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు, సున్నం నాగమణి, వగ్గెల పూజ, డా.భూక్యా ప్రసాద్,యుఎస్ ప్రకాష్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు వెంకన్న బాబు,దొడ్డ రమేష్, జూపల్లి రమణ రావు,అంకత ఉమా మహేశ్వరరావు, దారా యుగంధర్, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సంక ప్రసాద్, సంపూర్ణ, నరసింహం, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, ఫణీంద్ర, గూడవర్తి వెంకటేశ్వరరావు, గోవిందు, మోటార్ మోహన్, బిర్రం వెంకటేశ్వరరావు, అబ్దుల్ జిన్నా, జలగం వాసు, రావుల శ్రీను, యార్లగడ్డ శ్రీను, గాజుబోయిన ఏసు బాబు, బలుసు గోపి, వెంపాటి భారత్, పాకనాటి శ్రీను, వర ప్రసాద్, వీర రాజు, బుడే,చీకటి రామయ్య,తాళం సూరి, జక్కుల రాంబాబు, బుజ్జి బాబు, నవీన్, వంశీ, పాశం ప్రసాద్, రెడ్డిమల్ల నాగయ్య, రమేష్, అశ్విన్, శేషాద్రి, వెంకమ్మ, తాండ్ర యుగంధర్, పొట్ట సత్యం, మద్దెల పుల్లారావు, సురేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 4న ఇల్లందులో జరిగే తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టేకులపల్లి మండల ఆశా వర్కర్స్ యూనియన్, మండల జనరల్ బాడీ, సమావేశం హైమావతి అధ్యక్షతన జరిగిన సభలో, అబ్దుల్ నబి మాట్లాడుతూ ఆశా వర్కర్ల జిల్లా మహాసభలు సెప్టెంబర్ 4న ఐత ఫంక్షన్ హాల్ లో ప్రారంభిస్తారని, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పీ జయలక్ష్మి , జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ జే రమేష్, కే బ్రహ్మచారి, ఆశా నేతలు ఎం వి. అప్పారావు, ధనలక్ష్మిలు పాల్గొని ప్రసంగిస్తారని, ఆశా వర్కర్ ల సమస్యలపై చర్చించి, భవిష్యత్ పోరాట కార్యక్రమాల రూపకల్పన ,చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైమావతి, బదావత్ విజయ, వాంకుడోత్ లక్ష్మీ, సుగుణ, లక్ష్మీ, చైతన్య, సీతాదేవి, శిరోమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలతో కేసీఆర్‌ను ఏమి చేయలేరు

## కాలేశ్వరం కమిషన్ పేరుతో కాలేశ్వరం కూల్చే కుట్ర జరుగుతుంది

## మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చంద్రుగొండ అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్, అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి అబద్ధాలు సృష్టించి. ఘోష్ కమిషన్ల పేరిట కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజల నుంచి కేసీఆర్‌ను దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మీద వేసింది బీసీ ఘోష్ కమిషన్ కాదని పీసీసీ కమిషన్ అని అన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చెరిపి వేయాలనే ఉద్దేశంతోనే బీసీ ఘోష్ కమిషన్ పేరుతో కాలేశ్వరం ప్రాజెక్టును కూల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీ కుట్రలను సహించబోమని కాలేశ్వరాన్ని, బిఆర్ఎస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, మండల నాయకులు నరుకుల్ల వాసు, పొండ్ల అంజన్ రావు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, సూర వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు సయ్యద్ యాకూబ్, గుగులోతు రామారావు, అంచ య్యాకయ్య, అల్తాఫ్, ఎలమందల లక్ష్మణరావు, పోశం హనుమంతరావు, ఉగ్గం శీను, బీరకాయల వెంకటేశ్వర్లు, స్థానిక మల్లేష్, అశోక్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహించిన గుడి కందుల జ్యోతి నీ మర్యాద పూర్వకంగా కలిసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం నాయకులు





**ఖమ్మం, సూర్య బ్యూరో:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ (ఎఫ్. ఏ.సి) గా బాధ్యతలు తీసుకున్న గుడికందుల జ్యోతి ని తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ హాస్టల్స్ లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, వర్షాకాలం తగు జాగ్రత్తలతో పనిచేయాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరమ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు అబ్దుల్ రావూఫ్, కొత్త వెంకటేశ్వరరావు, వీరన్న, టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యురాలు విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కోమలి, వసతి గృహ సంక్షేమ అధికారులు అస్రాఫ్ ఉన్నిసాబేగం, మురహరి, వేణు, స్వప్న, అంజిబాబు, శరత్ బాబు, వినోద, స్టాలిన్, నరేందర్, సునీత, వరలక్ష్మి, కృష్ణంరాజు, అనీఫూన్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**






బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా నాయకత్వం పిలుపుమేరకు ఖమ్మం నగర కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ప్రచారాలు లేవనెత్తుతూ.. తప్పుడు కమిషన్ రిపోర్టు తో సిబిఐ విచారణ పేరుతో బిఆర్ఎస్ పా ర్టీ పై ఆపార్టీ అధినేత కేసిఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తీవ్రంగా ఖండిస్తూ ... ఖమ్మం నగరంలో భారత రావు రాష్ట్ర సమితి పార్టీ మంగళవారం ఆందోళన నిర్వహించింది. గులాబీ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ ఖమ్మం నగర పార్టీ నాయకులను పోలీస్ అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## బిఆర్ఎస్ పార్టీ క్రమ శిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు సబబే

**– బిఆర్ఎస్ పార్టీ యువజన తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్**



**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 2 :** బిఆర్ఎస్ పార్టీ క్రమ శిక్షణ కలిగిన పార్టీని దీనిని అతిక్రమించిన ఎవరి పైన చర్యలు తప్పవని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే చంద్రశేఖర రావు రుజువు చేశారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన యువ నాయకులు దేవరపల్లి పట్టాభి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ లైను దాటి మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై పార్టీ అధ్యక్షులు సస్పెండ్ చేయటం బాధాకరమే అయినప్పటికీ పార్టీ క్రమ శిక్షణ దృష్ట్యా అందరూ సమానమేనని స్పష్టమైనదని పట్టాభి తెలిపారు పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నిర్ణయం తమకు శిరోధారమని ఆయన అన్నారు. సామాన్య కార్యకర్త అయిన, కుటుంబ సభ్యులైన పార్టీ క్రమశిక్షణ విషయంలో అందరు సమానమేనని తమ నాయకులు ఈ చర్య ద్వారా తెలిపారని దేవరపల్లి పేర్కొన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రానున్నదని కార్యకర్తలు, నాయకులు, సంయమనం పాటించి ప్రతీ ఒక్కరూ పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు .

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళ వారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఖమ్మం నగరం లోని ఆర్జేసి కళాశాల ప్రాంగణం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్ర కాపు జె ఎ సి అధ్యక్షులు చందు జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అవమానాల్ని, కష్టాలను ఎదుర్కొని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా ఎన్నుకోబడి దేశ ప్రధాని సైతం గౌరవించ బడేలా కాపుల గౌరవాన్ని పెంచార న్నారు. తెలంగాణా లో మున్నూరు కాపులను క్రమం గా తక్కువ చూపుతూ చివరికి మంత్రి పదవి కూడా నోచుకోని పరిస్థితి సృష్టిం చారని అన్నారు. పవన్ కళ్యాణ్ ను ఆదర్శం గా తీసుకొని తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపు లు బీసీ లను కలుపుకొని రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపు నిచ్చారు.

## కొత్త రేషన్ కార్డు దారులుకి రేషన్ బియ్యం పంపిణి షురూ

**– హర్షం వ్యక్తం చేస్తున్న రేషన్ లబ్ధిదారులు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్** పదేళ్లుగా అర్హులైన చాలా మందికి కార్డులు అనేవి అందలేదు. కుటుంబ సభ్యులు పెరిగినా, వారి పేర్లు అనుసంధానం మాత్రం కాలేదు. పెళ్లిళ్లు అయి అత్తగారింటికి వచ్చినా పేరు మాత్రం నమోదు కాలేదు. ఇలాంటి సమస్యలు దాదాపుగా ఇప్పుడు తొలగిపోయాయి. ఇప్పుడు వారందరికీ బియ్యం పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మొదటి నుంచి దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ కొత్త కార్డులను విడతల వారీగా ఇస్తూ వస్తోంది. దీంతో పాటు అప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లనూ చేర్చుతున్నారు. సెప్టెంబరునెల లో గతంలో ఇచ్చిన మాదిరిగా ఒక నెల బియ్యం మాత్రమే ఇస్తు న్నట్లు, పాత రేషన్ కార్డుదారులతో పాటు కొత్త కార్డులు వచ్చిన వారికీ ఈ నెలలో పంపిణీ బియ్యం పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే సంబంధిత కోటా గోదాంల నుంచి రేషన్? దుకాణాలకు చేరవేశారు. సోమవారం నుంచి కొత్త రేషన్?ను పంపిణీ చేస్తున్నారు. మధిర మండలంలో 20060 పాత రేషన్ కార్డుదారులతో పాటు 2139 కొత్త రేషన్ కార్డుదారులకు, కొత్తవారిని చేర్చడం ద్వారా లబ్ధి పొందిన 2850 కార్డు దారులు రేషన్ బియ్యం తీసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

## వైఎస్సార్ ఆశయాలు సాధనకు కృషి చేయాలి



**ఏనుకూరు,సూర్య మేజర్ న్యూస్ ,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఏన్కూరులో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ నాయకులు,వేముల కృష్ణ ప్రసాద్,భూక్యా లాలు నాయక్,మేడ ధర్మారావు,ప్రభావతి రెడ్డి,జేరిపోతుల సుందర్ రావు,లచ్చిరాం నాయక్, వాసిరెడ్డి సత్యనారాయణ,లెనిన్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఘాట్ పరిశీలించిన ప్రముఖులు







**సూర్య ప్రతినిధి ఖమ్మం** గణేశ్ విగ్రహాల నిమజ్జనం కోసం పలువురు ప్రముఖులు మంగళవారం ఖమ్మం నగంంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ , మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం అర్బన్ తాసిల్దార్ దొడ్డారపు సైదులు సంభాధ్రి ఉత్సవ కమిటీ సభ్యులు, మున్సిపల్, పోలీస్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. శోభాయాత్ర, నిమజ్జనం సమయాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, రహదారులపై అడ్డుగా ఉన్న వైర్లు, చెట్టు కొమ్మలు తొలగించడం, క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ వంటి ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాట్లుమున్నేరు వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని, సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేసి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పోలీస్ కమిషనర్ తో కలిసి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప మున్సిపల్ కమిషనర్. శ్రీనివాస రావు సహాయ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ ఈఈ కృష్ణ లాల్ , ఏసీపీ రమణమూర్తి ఇన్స్పెక్టర్ మోహన్ బాబు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సామ్రాజ్యం కమిటీ విద్యాసాగర్ పాల్గొన్నారు

## పాము కాటుకు గురైన మిర్చి రైతు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పాము కాటుకి గురై మిర్చి రైతు పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామానికి చెందిన కాటిని వెంకట కృష్ణారావు మంగళవారం తన మిర్చి చేలో కలుపు తీసేందుకు మిర్చి పొలానికి వెళ్ళాడు. ప్లాస్టిక్ ట్రే నీ స్టూలుగా మలుచుకొని దాని మీద కూర్చుని మిరప చేలోని కలుపుకుని తీస్తున్నాడు. కలుపుతీస్తున్న సమయంలో ట్రే లోపల వున్న కట్ల పాము కాటుకు గురైయ్యడు. హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# వైరాలోమాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు

**-వైరా రింగు రోడ్డు సెంటర్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**వైరా సూర్య అర్సిః**



వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన రింగు రోడ్డు సెంటర్లో కీ శే డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా నాయకులు కీ శే డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నీ ప్రజాజీవితంలో ఆయన చేసిన ప్రజా సేవలను గుర్తు చేసుకున్నారు..2003లో, ఆయన తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ని 11 జిల్లాలలో 60 రోజుల్లో 1,500 కిలోమీటర్లు (930 మైళ్ళు) ప్రయాణించి మూడు నెలల పాటు పాదయాత్ర చేశారు. 2004 మరియు 2009 అసెంబ్లీ ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్డి కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించారు మరియు 2004 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ 14వ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో, రైతులకు ఉచిత విద్యుత్ , దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు ఆరోగ్య బీమా కార్యక్రమం , ఉచిత పబ్లిక్ అంబులెన్స్ సేవ, గ్రామీణ మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, గ్రామీణ పేదలకు సబ్సిడీ గృహనిర్మాణం, సబ్సిడీ బియ్యం, నిరుపేదలకు కళాశాల ఫీజుల తిరిగి చెల్లింపు మరియు మైనారిటీలకు రిజర్వేషన్లు వంటి పథకాలను అమలు చేశారు. రాష్ట్రంలో ప్రబలంగా ఉన్న హింసాత్మక తీవ్రవాద వామపక్ష నక్సలైట్ ఉద్యమం కూడా ఆయన పదవీకాలంలో బలహీనపడింది . ఆయన ప్రధాన, మధ్యస్థ మరియు చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా 4,000,000 హెక్టార్ల (10,000,000 ఎకరాలు) భూమికి సాగునీరు అందించడానికి జల యజ్ఞం ప్రాజెక్టును ప్రారంభించారు .ఆరోగ్యశ్రీ పథకంఆరోగ్య సంరక్షణలో పి పిపి ని సమర్థించిన గత మూడు 5 సంవత్సరాల ప్రణాళికలతో పాటు, ఇతర అంశాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ ని ప్రారంభించడానికి దారితీశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతు ఆత్మహత్యపై జయతి ఘోష్ కమిటీ వ్యవసాయ రంగంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్న ప్రమాదకర ఆరోగ్య పరిస్థితులను వెలుగులోకి తెచ్చింది మరియు రాష్ట్ర సబ్సిడీల నుండి లబ్ధి పొందిన ప్రైవేట్ ఆసుపత్రులు పేదలకు ఉచిత సంరక్షణ అందించాలని సూచించింది. నివేదికలోని ఈ సిఫార్సులు స్వయంగా వైద్యుడిగా, కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా అందరికీ ఈ వినూత్న ఆరోగ్య సంరక్షణ పథకాన్ని అందించడానికి అనుకూలమైన మద్దతుగా మారాయి. గతంలో %జవీ% రిలీఫ్ ఫండ్ దారిద్ర్యరేఖకు దిగువన ( బిపిఎల్) ఉన్న 55,362 మంది రోగులకు ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం ఉన్నందున రూ. 168.52 కోట్లు ఖర్చు చేసింది. అదే సమయంలో, దళిత ఉద్యమం రాష్ట్రంలో గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్న పిల్లల సమస్యలను హైలైట్ చేసింది. త్వరలో, ఆయన ఈ పిల్లలకు ఉచిత గుండె శస్త్రచికిత్సలను ప్రకటించారు, ఆగస్టు 2006 నాటికి, 4600 మంది పిల్లలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆపరేషన్లు చేయించారు. ఈ ఉదారమైన చర్య ఆరోగ్యశ్రీ పథకానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీమార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసిప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పాలేటి నరసింహారావు, దర్నా రాజశేఖర్, ఆది ఆనందరావు, పోటు మధు, ఐవీ నాగేశ్వరరావు, పణితి సైదులు, కొల్లి రమేష్, తేళ్ళూరి వీరయ్య, మొహమ్మద్ అన్వర్, కన్నెగంటి నగేష్, ఏదునూరి శ్రీను(బుజ్జి), దురిశెట్టి నరసింహారావు, కర్నాటి హనుమంతరావు, నార్వనేని అశోక్, పాసంగులపాటి రవి, చింతనిప్పు ప్రసాద్, సరిపూడి కోటేశ్వరరావు, సపావత్ లక్ష్మణ్, బండారు తిరుపతిరావు, ఏదునూరి కోటయ్య, నడిపి, ఇనపనూరి వెంకట్, తేజావత్ నాగేశ్వరావు, మోదుగు వెంకట్, బుడిగి వెంకన్న, ముత్యాల కోటి, మోర్ శ్రీకాంత్, గాసందుల దుర్గయ్య, దంతాల నరేష్, తదితర పాల్గొన్నారు...

# వైరా వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు**

**సూర్య మేజర్ న్యూస్**



వైరా :- ఖమ్మం జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు.మంగళవారం వైరా వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం బృందం వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో ఉంచిన పెసలు ను రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఆగస్టు రెండో వారం నుంచి కురిసిన వర్షాలకు ఖరీఫ్ సీజన్లో వందలాది ఎకరాల్లో పెసర పంట కోయకుండా పోయింది అని, అరకొర గా రైతులు చేతికి వచ్చిన పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మార్క్ ఫెడ్ చేయకపోవడం వల్ల ప్రవేట్ వ్యాపారులు క్వింటాలకు రూ 4 వేల నుంచి 5 వేల రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారంభమైతే కనీసం మద్దతు ధర క్వింటాలకు 8800 రైతులకు లభించే అవకాశం ఉందని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని కోరారు అదేవిధంగా కోతకు పనికి రాకుండా పోయిన పెసర పంట కు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య,కొమ్మూరి శ్రీనివాసరావు, జాలాది గోపాల్ రావు, కామినేని రవి,చిత్తూరు మురళి, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బీసీల రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం...



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్దకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి అనుగుణంగా బీసీల రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం పట్ల ప్రభుత్వానికి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డా. బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలను పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం పట్ల బీసీలందరూ ఎంతో గర్విస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు లు అన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలై తీరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సరైన న్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, బీపీ నాయక్ ఎర్రంశెట్టి సుబ్బారావు, భూక్య సైదా నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, అమరేసి ప్రమీల, పాసంగులపాటి కోటేశ్వరరావు, మరీదు శ్రీను, కందుల పాపారావు, సంజీవరావు, తమ్మారపు బ్రహ్మం, స్వామి, యార్లగడ్డ శ్రీను, యార్లగడ్డ కృష్ణయ్య, అంతోటి వెంకటేశ్వర్లు, నరసయ్య శాస్త్రి, జ్వాల, యరగాని వేలాద్రి, పుల్లారావు, తిరుపతిరావు, సాధం కొండలు, తోట చలపతి, చందు తదితరులు పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ చారిత్రాత్మక నిర్ణయం...వడ్డే

**-బీసీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం... ఆవుల**

**-ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుక..**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**





కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ బీసీ జనాభా ప్రాతిపదిక ప్రకారం 42శాతం రాజ్యాధికారంలో అవకాశం కల్పించాలని ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సట్టసభలో ప్రతిపాదించడం మంత్రి వర్గం, శాసనమండలి లో ఆమోదం తెలపడం అదే తడువుగా డిక్లరేషన్ పై గవర్నర్ ఆమోదం తెలపడం ఇది చారిత్రాత్మక నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డేనారాయణరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ యాదవ్ అభిప్రాయపడ్డారు.బీసీ డిక్లరేషన్ పై మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ముందుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీ తీసుకొని సహాసోపేతమైన ఆలోచననే బిసి డిక్లరేషన్ను అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం పెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి కేబినెట్ మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాల తెలిపారు. డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంచారు. ఒకరినొకరిని కేకును తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపికాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు,మాజీ ఎంపీపీ గోసు మధు,వైరా నియోజక ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ చేరుకుమల్లి రవి,పొట్లపల్లి శేషగిరి రావు, తాళ్లూరి పెద్ద పుల్లయ్య,ఉపాధ్యక్షులు సురేందర్,మండల నాయకులు నెల్లూరి రమేష్,మస్తాన్,చిరంజీవి,గుండ్ల కోటేశ్వరరావ ),మోషే,గుర్రం వెంకటేశ్వర్లు,సవల్ల ముత్తయ్య,జిల్లా మహేష్, బానోత్ కృష్ణ,సైదా,అనమోల్ కృష్ణ, శౌరి, తదితరులు పాల్గొన్నారు.

# 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

**-నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక**

**-జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి**

**-టియుడబ్ల్యుజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం సెప్టెంబర్ 2: ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని






పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, సున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**- ఆర్థిక ఇబ్బందులు ఉంటే విద్యార్థుల ఫీజులు బకాయిలు ఎందుకు ఉన్నాయి.?మీ మంత్రులు, ఎమ్మెల్యేలు జీతాలు ఎందుకుండవు.? - ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి జిల్లాకు ఒరిగింది ఏమిటి?, - గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి, - తక్షణమే స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి., - లేకపోతే జిల్లా మంత్రులను అడ్డుకుంటాం., - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్**

**సూర్య మేజర్ న్యూస్ వైరా:-**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైరా మండల కేంద్రంలోని బోడేపూడి భవనం వద్దనుండి రింగ్ రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విద్యార్థి మహా ప్రదర్శన మా స్కాలర్ షిప్స్ మాకు ఇవ్వాలి, స్కాలర్ షిప్స్ బిక్ష కాదు మా హక్కు అంటూ నినాదించారు. ఈసందర్భంగా జరిగిన మహా ర్యాలీ మానవహారం లో ఎస్ఎఫ్ఐ " జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్" మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రభుత్వమే సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ మరియు ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్థులకు ఈ ఫీజును చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రంగా విభజన చెందినా తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చాలని చూసింది. విద్యార్థుల ఉద్యమించటంతో వెనక్కు తీసుకుంది. 2014 నుండి 2018 వరకు ఫీజులు చెల్లించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2019- 20 విద్యాసంవత్సరం కొంత బకాయిలను ఉంచింది. అప్పటి నుండి రాష్ట్రంలో 2024 వరకు సుమారు 5358 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు ఇతర స్కీం లకు వాడుకుంది. విద్యార్థులకు ఒక్క పైసా చెల్లించకుండా వారి చదువుల నుండి మధ్యలోనే డ్రాప్ అయ్యే చర్యలకు పూనుకుంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో లో హామీని ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యు ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి యూనివర్సిటీలో పరీక్షలు బంద్ చేసి మరీ నిరసనలు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్ల మూత పడ్డాయి. ఉస్మానియా, కాకతీయ లాంటి రాష్ట్ర యూనివర్సిటీలు, చివరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు




కూడా తమ చదువులను మధ్యలో డ్రాప్ చేస్తున్నారు. ముందు విద్యార్థులు కట్టాలని తర్వాత విద్యార్థి అకౌంట్ లో నిధులు వేస్తామని పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తప్పుకుంటుంది. విద్యార్థులు తమ ఫీజులు విడుదల చేయాలని నిరసనలు చేస్తున్నారు. రోడ్ల పైకి వస్తున్నారు. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ ఫీజులను ఇవ్వాలనీ పోరాడుతున్నారు. అయినా ప్రభుత్వం విద్యార్థులుగోడును వినడంలేదు. ప్రత్యర్థులను సన్యాసులు, దద్దమ్మలు అని. తిట్టె రేవంత్ రెడ్డి ఫీజులు ఇవ్వకుండా దద్దమ్మ అయ్యారని ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు బకాయిలు ఇవ్వమంటే ఆర్థిక పరిస్థితులు బాగాలేదని. చెప్పిన ముఖ్యమంత్రి మరి ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలకు డబ్బులు ఏలా వస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే ఫీజులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఉపయోగం లేదు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ జిల్లాకు చేసిందేమి లేదని విద్యార్థులు ఫీజులు ఇవ్వాల్సిన భాధ్యత తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ అన్నారు. ఫీజులు విడుదల చేయకుండా వ్యవరిస్తే జిల్లాలో మంత్రులను ఏక్కడకక్కడ అడ్డుకుంటామని తెలిపారు.విద్యార్థులు అంతకు ముందు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మౌనిక, శ్రావణి, కళ్యాణి, తులసి, విక్రమ్, త్రినాధ్, రవితేజ,

# మా ఆరోగ్యాలను కాపాడండి...

**- వేడుకుంటున్న బీసీ కాలనీ మహిళలు**

**- తహసిల్దార్ కి వినతి పత్రం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





అంగన్వాడీ కేంద్రం చుట్టూ నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని, మురికి నీళ్లలో దోమలు ఉత్పత్తి చెందిన రోగాలు పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో పెనుబల్లి బీసీ కాలనీ మహిళలు తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు. చిన్నపాటి వర్షానికి పెనుబల్లి గ్రామం బిసి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో నీరు నిలిచిపోతుంది. అంగన్వాడి కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంతో మీరు బయటకు పోయే మార్గం లేక అంగన్వాడి కేంద్రం భవనం చుట్టు నీరు నిల్వ ఉంటుంది. అంగనవాడి భవనం బాగానే ఉన్నా కేవలం వర్షం నీరు నిలవడంతో అంగన్వాడి నిర్వహణకు సమస్య తలెత్తుతుంది. వర్షాకాల సమయంలో వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలలోకి తరలించి అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా ప్రాథమిక పాఠశాలలోనే అంగన్వాడి కేంద్రాన్ని నడుపుతున్నారు. అంగనవాడి కేంద్రం చుట్టూత నీరు నిల్వ చేరడంతో దోమలు ఉత్పత్తి విష జ్వరాలు, వాంతులు విరోచనాల బారినపడి అనారోగ్యాలకు గురవుతున్నమని కాలనీవాసులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి లో ఉన్న మురికి నీటిని తొలగించి పరిసరాలను శుభ్రపరచాలని తమ ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ తహసిల్దార్ నారాయణమూర్తికి బీసీ కాలనీ మహిళలు వినతి పత్రం అందజేశారు.

# మహానేత 'వైఎస్' కు ఘన నివాళులు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్) :**





మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహానేత వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, భూక్య సైదా నాయక్ లు మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సంక్షేమ పథకాల సారధిగా పేద ప్రజల ఎదుగుదలకు బాటలు చూపిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాసంగుల పాటి కోటేశ్వరరావు, తిరుపతిరావు, అంతోటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**-వైయస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**

**-రైతు,పేదల బాంధవుడని కొనియాడిన దయాకర్ రెడ్డి,వెంకటరెడ్డి**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి,జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ఆర్ రైతులకు ఉచిత కరెంట్ ను అందించారని,రైతుల బ్యాంక్ రుణాలను మాఫీ చేసిన ఘనత రాజశేఖరరెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. పేదల వైద్యానికి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టి అమలుచెసారని, అత్యవసర వైద్య సేవలకు 108 వాహనాన్ని అందుబాటులోకి తెచ్చారని, తద్వారా ఎన్నో కుటుంబాలను ఆదుకున్నారని తెలిపారు.ఇప్పటికి ఉమ్మడి రాష్ట్రాల ప్రజల గుండెల్లో రైతుల, పేదల బాంధవుడిగా వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని



పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు ఆర్కే నాయుడు,మండల ఉపాధ్యక్షులు లచ్చు నాయక్ ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు,నర్వనేని పుల్లారావు,కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావు,తోట శీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాబు, మాడుగుల నాగరాజు, భద్రం అనిల్, సుందర్ పాల్గొన్నారు.

# మహానేతకు ఘన నివాళులు...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మాజీ ముఖ్యమంత్రి, మహ నేత డాక్టర్ స్వర్గీయ వైయ స్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం మండలంలోని పలు గ్రామా



ల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, ఎర్రగుంట శాంతినగర్ కూడలిలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, జిల్లా నాయకులు వేముల రమణ, రాజాపురం గ్రామంలోని ప్రధాన సెంటర్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల నాయకులు భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుబాకుల రాము పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమం ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పటినుండే కొనసాగుతు న్నాయని, అందుకనే సంక్షేమ బాంధవుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# టేకులపల్లిలో వ్యవసాయ క్షేత్రంను పరిశీలించిన ట్రైని కలెక్టర్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని గోలియా తండ గ్రామ సమీపంలో జిల్లా ట్రైని కలెక్టర్ సౌరబ్ శర్మ మంగళ వారం ఆకస్మికంగా పర్యటించారు. ప్రత్తి, జీలుగు, జనుము చేన్లను పరిశీలించి ,ఆయా రైతులను ఆ పంటల గురించి, దుక్కి నుండి ,పంట చేతికి వచ్చే వరకు పెట్టుబడులు, లాభము ఎంతవరకు వస్తుంది, పంట సాగు ఎలాచేయాలని రైతులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుఎడిఏ . లాల్ చంద్, మండల వ్యవసాయ అధికారి.ఎన్. అన్నపూర్ణ ,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్,ఎఇఒ లు విశాల, శ్రావణి, ప్రవీన్, రమేష్, రైతులు మూడ్ వీరన్న,భూక్య శ్రీను, భూక్య సురేష్,మూడ్ పరెంగన్, మూడ్ కుమార్ పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్న దానం మిన్న

**.ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్..**

**.తల్లంపాడు వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం.**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: అన్ని దానాల కన్న అన్న దానం మిన్న అని ఖమ్మం రూరల్ తహశీ ల్దార్ రాంప్రసాద్ అన్నా రు. మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో రైస్ మిల్లు సెంటర్లో గత 15 సంవత్సరాల నుంచి యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అదే గ్రామానికి చెందిన నంద్యాల కుటుంబ సభ్యులు మంగళ వారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ తహశీల్దార్, ఆర్ ఐ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాల ధారణ చేసిన స్వాములు గణేష్ మండప%శీ% వద్ద పూజలు నిర్వహించారు. 15 సంవత్సరాలుగా కార్యక్రమాలను నిర్వాహకులు నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. మహన్నదానం కార్యక్రమ ంలో భారీగా తరలివచ్చి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ..... నంద్యాల భద్రయ్య, సుగుణమ్మ, గ్రామస్తులు అంబేద్కర్, సోమనబోయిన సత్యనారాయణ, లింగయ్య, తోట శ్రీనివాస్, కందుల విజయ్, సీతయ్య, శ్రీలాల్, ఉపేందర్, చందు, తిరుపయ్య, సురేష్, నంద కిషోర్, సాయి, వీరయ్య, జయంత్, సాత్విక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణను వెంటనే రద్దు చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సిబిఐ విచారణను వెంటనే రద్దు చేయాలని టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా మంగళవారం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై ,అసత్య ఆరోపణ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ కి అప్పగించడం ,దుర్మార్గ మైనచర్య అని టేకులపల్లి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్ లు విమర్శించారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు , నియోజకవర్గ ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్ అదేశాల మేరకు , రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల ,వ్యవహరించిన తీరును, కుట్రలను నిరసిస్తూ టేకులపల్లి మండల ప్రధాన రహదారి పై ,రాస్తారోకో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు బానోత్ రామా నాయక్, జాలాది అప్పారావు, ఆమెడ రేణుక,భూక్యా బాలకృష్ణ, శివకృష్ణ, లాలునాయక్, తేజావత్ రవినాయక్, పోతుగంటి. వీరభద్రం, లక్ష్మీనారాయణ,మాలోత్ సురేందర్, చందర్, అల్యా నాయక్, లచ్చు,లక్పతి, జాటోత్ నరేష్, ముచ్చా జయరాజు, హమాలి మేస్త్రి దల్సింగ్, బానోత్ బన్సీలాల్, శంకర్, చిట్టీ రాజు, రవీందర్, నర్సింహారావు,గంగాదర్ శ్రీను,జరుపుల సంతోష్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పై సిబిఐ విచారణ ఎత్తివేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ నిరసన ర్యాలీ**





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నరసన ర్యాలీ చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై సిబిఐ విచారణకు వ్యతిరేకంగా పెనుబల్లి మండల కేంద్రంలో గులాబీ దళం భారీ ర్యాలీ నిర్వహించి గణపతి పప్పా మోరియా... కావాలయ్యా యూరియా.. అంటూ హోరెత్తించారు. బిఆర్ఎస్ శ్రేణులు వియ్యం బంజర్ రింగ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నల్ల కండవాలు ధరించి ప్రభుత్వ, సీఎం రేవంత్ రెడ్డి పై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ ప్రజలకు, రైతులకు కలిగిన ప్రయోజనాలను వివరించారు. కెసిఆర్ పై సిబిఐ విచారణ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా సకాలంలో అందించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్ బాబు, లగడపాటి శ్రీనివాసులు, కనకాల సురేష్, బాబు, కొప్పుల గోవిందరావు, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్ కుమార్, గోదా చెన్నారావు, తడికమల్ల తాతారావు, తేజావత్ తావు నాయక్, మల్లెల సతీష్, కొప్పుల రంగారావు, కోమటి ప్రసాద్, చీపి వెంకటేశ్వరరావు చిన్న పండు, పొట్లపల్లి ప్రసాద్, బజ్జూరి గోపి, మద్దెల వేణు పాల్, మరకాల చంటి, మరకాల వెంకీ, షేక్ గౌస్, మరీదు చంద్రశేఖర్, వేముల బాబురావు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞాపకార్థం ఆదరణ సేవా ఫౌండేషన్ లో అన్నదానం





మధిర, సూర్య మేజర్ న్యూస్ తెనాలి గ్రామస్తులు శ్రీ దుర్గ లైటింగ్స్ అండ్ డెకరేషన్స్ అధినేత కీ!!శే!! వంపుగాళ్ల రాజు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో మంగ ళవారం మధిర ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కీ!!శే!!వంపుగాళ్ల రాజు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి- సిపిఎం







**- కుక్కలు కోతుల బెడదను నివారించండి.**

**- ఎంపీడీవో, తహసీల్దారులకు వినతి పత్రం**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలనీ గ్రామాల్లో పారిశుధ్య, వీధిలైట్లు, సైడ్ డ్రైన్ సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలనీ సిపిఎం పెనుబల్లి మండల కమిటీ డిమాండ్ చేశారు. సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలపై ఎమ్మార్వో,ఎండిఓ, కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని వర్షాలు అధికంగా కురవడం వల్ల గ్రామాలలో విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని అన్నారు. కనీసం బ్లీచింగ్ కూడా చల్లే పరిస్థితిలో అధికారులు లేదని గ్రామాలలో వీధిలైట్లు వెలగకపోవడం వలన, కుక్కల బెడదా పెరిగిందని, వాటి నివారణ చర్యలు కూడా తీసుకోవడం లేదని, కోతులు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తున్నారని విమర్శించారు. తక్షణమే కుక్కల కోతులను నివారించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం పై అధికారులు దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామాలలో సైడ్ డ్రైన సమస్య వలన మురికి నీరు నిల్వ నుండి గ్రామాల్లో విపరీతంగా దోమలు బెడద ఉందన్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కొత్తలంకపల్లి గ్రామంలో 15 గిరిజన కుటుంబాలకుకు మంచినీరు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, పోడు సాగుదారులకు బ్రహ్మాలకుంటలో ఏడుగురికి పట్టాలు ఇవ్వకుండా అశ్రద్ధ చేస్తున్నారని తక్షణమే వారికి పట్టాలు ఇవ్వాలని, రామచంద్రరావు బంజర్ స్మశాన వాటిక సందర్భంగా అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ఫారెస్ట్ అధికారుల నిర్బంధాలు తక్షణమే నిలుపుదల చేయాలని, ఆయన ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కారం అయ్యేదిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎండిఓ ఆమె పారిశుధ్య సమస్యలను తక్షణం పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు తడిక మండల చిరంజీవి, నల్లమల్ల అరుణ ప్రతాప్, గుడిమెట్ల బాబు, చిమట విశ్వనాథం, రాజునేని మంగమ్మ, చిట్టి మోదుల కృష్ణ, కృష్ణ శెట్టి కృష్ణ, పరకాల రాంబాబు పరిగడుపు, వెంకయ్య, తుంగ కృష్ణ, బేతి.చిట్టెమ్మ, రాజినేని పాపయ్యమ్మ, తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు..

# వైయస్సార్ ఆశయాలు సాధిద్దాం...

**- ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధిద్దామని పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్దకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు చేరుకొని విగ్రహానికి పులమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా వైయస్ ప్రదేశ్ కి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని అన్నారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్మెంట్ వంటి పథకాలు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. వైయస్సార్ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా నడిచి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, చీకటి చిన్న నరసింహారావు, బొర్రా కోటేశ్వరావు, గూడూరు మాధవరావు, కాకా వెంకటేశ్వర్లు, మేకతోటి కాంతయ్య, ఈడ కమలాకర్, అన్నపురెడ్డి శ్రీనివాస్, మాలోతు రాధాకృష్ణ, మల్లెల రాజా, చిలజత్తుల చెన్నారావు, కర్రి కమలాకర్, షేక్ బాషా, గోదా చెన్నారావు, రాజ్ కుమార్, బొర్రా బాబు, కనకారావు, వేముల కిరణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు ఎంఈఓ గా వాసవి దేవి



ఏనుకూరు,సూర్య మేజర్ న్యూస్: ఏనుకూరు మండల విద్యాశాఖ అధికారిగా ఎన్ వి ఎన్ ఏ వాసవి దేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈఓ గా పనిచేసిన మన్మోహన్ రెడ్డి పదవి విరమణ చెందడంతో ప్రస్తుతం వాసవి దేవి ఏన్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిందని తెలుసుకున్న పి ఆర్ టి యు, యుటిఎఫ్ నాయకులు సీఆర్పీలు సిబ్బంది కలిసి ఆమెను అభినందించారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... తమ అభిమాన సినీ నటుడు హీరో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలం వియ్యం బంజర రింగ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. వివిం బంజర సెంటర్లో పవన్ కళ్యాణ్ అభిమానులు కేరింతలతో టపాకాయలు పేల్చుతూ కేకును కత్తిరించి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ అభిమాన హీరో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలోనూ రోగులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేశారు. సినిమా రంగంలో, రాజకీయ రంగంలో రాణించి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగా సుభాష్, షేక్ భాష, కంటే విజయ సాయి, సాయి కెటిఎం, గరిడేపల్లి శివ, అన్నపురెడ్డిపల్లి హరి, మరీదు గణేష్, రామిశెట్టి తేజ, గోపిశెట్టి రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయాలి



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెండలపాడు లో బుధవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన ఏనుకూరులో మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేయటం చారిత్రాత్మక తీర్పు అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన బీసీ డిక్లరేషన్ అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి పేదల కోసం, రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని సూచించారు. బెండలపాడులో జరిగే ముఖ్యమంత్రి పర్యటనకు మండలంలోని కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, భూక్య చందులాల్ నాయక్, భూక్యాలాలు నాయక్,ప్రభావతి రెడ్డి, జెర్రిపోతుల సుందర్రావు,లచ్చిరాం నాయక్,వాసిరెడ్డి సత్యనారాయణ,లెనిన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



కల్లూరు-సూర్య మేజర్ న్యూస్: కల్లూరు మండలం, లింగాల గ్రామ వాస్తవ్యులు, మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ సోదరుడు, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ మోహన్ బాబు చిన్న వయస్సులోనే మృతి చెందటం బాధాకరమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితంలోనూ మృదు స్వభావంతో అందరితో నవ్వుతూ పలకరిస్తూ, కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తిత్వం మోహన్ బాబుదని నామ గుర్తుచేశారు. శోకతప్తులైన వారి కుటుంబానికి దేవుడు ధైర్యం, శక్తి ప్రసాదించాలని కోరుతూ నామ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## -దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

బాల్య వివాహాలు నిర్వహించడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పేర్కొన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై రూపొందించిన సైన్ బోర్డ్ ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థను వారి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. సైన్ బోర్డులను తమ ఆధ్వర్యంలో నిర్వహించే ఆలయాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు రాతపూర్వక ఆదేశాలను జారీ చేశారు ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు లేనియెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఖమ్మం జిల్లాలో



బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహ నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు బాల్య వివాహాలు చేయడం ద్వారా బాలల జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నామని ఎన్నో అనర్థాలకు ఇది దారితీస్తుందని అన్నారు. బాల్ వివాహముక్తభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ వి రాజేష్ సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బార్ లో పొన్నం జన్మదిన వేడుకలు

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సేల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మ దిన వేడుకలు టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్ ఆధ్వర్యంలో ఖమ్మం కోర్ట్ ఆవరణలో ముఖ్యఅతిథిగా అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కోర్టు న్యాయవాదులు మలీదు నాగేశ్వరరావు, కన్వీనర్ చంద్రశేఖర్ గుప్తా, జాయింట్ కన్వీనర్ కే వి వి లక్ష్మి, ఆవుల అనురాధ, కర్లపూడి శ్రీనివాసరావు, హేమంత్,ఆకుల శేఖర్, పాముల దానయ్య, మోజెస్ క్రిస్టఫర్, రాము, అద్దంకి ప్రవీణ్, అద్దంకి మధు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

## పల్లెల్లో కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని వివిధ గ్రామాలలో (పల్లెల్లో)వినాయక చవిత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు కేంద్రాల వద్ద మహిళలు భక్తులు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీ రోజు మండపాల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. కోనాయిగూడెం గ్రామంలో మండపం వద్ద రాచమళ్ల మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం పూజలు నిర్వహించారు.

## రాష్ట్రంలో రాజన్న సేవలు మరవలేనివి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి సేవలు మరవలేనివి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో రాజశేఖర్రెడ్డి వర్ధంతి ని నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోటాపురం లో జరిగిన వర్ధంతి వేడుకలలో కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజిని,బచ్చలకూరి నాగరాజు,రావెళ్ల కృష్ణారావు,బెల్లం శ్రీనివాసరావు ,లక్ష్మణ్బీ కృష్ణమూర్తి,ప్రభాకర్, హనుమంతరావు,నెహ్రూ, మంగత,వీరు, చావా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని కోరట్లగూడెంలో బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .మార్తి కోటి, శంభయ్య,భూచక్రవర్తి, రియాజ్, వంశీ,కణతాల లీలావతి,నాగుల్మీరా, లాల్పాషా,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు,వికలాంగులు, వితంతువులు

-హక్కుల సాధనే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ లక్ష్యం

-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకుడు వడ్లమూడిని

-ఉద్యమ నైవేద్యాన్ని అడిగి తెలుసుకుంటున్న మంద కృష్ణ మాదిగ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పాలేరు నియోజకవర్గం వికలాంగులు వృద్ధులు వితంతువుల మహాసభలో జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఉద్యమ నైవేద్యాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,ఎం ఎస్ పి కూసుమంచి మండల ఇన్చార్జి వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ ని మహా జననేత మంద అడిగి తెలుసుకుంటున్న దృశ్యం ( సందర్భం)

## మాజీ డి ఎస్ పి కేదాసు నర్సయ్యకు సన్మానం

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



జాతీయ షటిల్ పోటీలలో నెగ్గి అంతర్జాతీయ షటిల్ పోటీలలో సెలక్ట్ అయ్యి ఖమ్మం ఖ్యాతిని మరింతగా పెంచిన మున్నూరు కాపు ముద్దు బిడ్డ కేదాసు నర్సయ్యను వారి ఇంటి వద్ద కలిసి సత్కరించిన మున్నూరు కాపు జిల్లా నాయకత్వం.. 75 సంవత్సరాల వయసులో పట్టుదలతో ఎదిగిన నవ యువకుడు మన కేదాసు నర్సన్న అని వారిని సన్మానించుకోవడం మాకు ఆనందం కలిగిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు అన్నారు..తను ఉన్నతమైన పోలీసు ఉద్యోగం చేసి పట్టుదలతో ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో ఎదగడం మామూలువిషయం కాదని శెట్టి కొనియాడారు..ఇంటర్నేషనల్ స్థాయిలో థాయిలాండ్ లో జరిగే షటిల్ టోర్నమెంట్లలో గెలిచి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు అభినందిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనిశెట్టి నర్సయ్య, సి హెచ్ విప్లవ్ కుమారు, తాళ్ళూరి సోమయ్య, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుతోట ఉపేందర్, ఎర్రా అప్పారావు, మాటేటి రవి, కర్నాటి సోమయ్య, తిరుమల శెట్టి జయప్రకాశ్ కోనేటి నారాయణ మరియు నాగయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి..

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ కమిటీతో కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహానేత వైయస్సార్ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలు అందించిన మహనీయుడని అన్నారు. ఆరోగ్యశ్రీ 108, 104, ఫీజు రీ ఎంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా. రామకృష్ణ, శీలం శ్రీనివాస్ రెడ్డి , అనుమోలు. వెంకట కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు,కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, పంబి. సాంబశివరావు, ,మల్లెల లక్ష్మణరావు, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, శీలం. వెంకటరామిరెడ్డి,దేవరకొండ రాజీవ్ గాంధీ, పాండురంగారావు, గణేష్, వేమిరెడ్డి వెంకటరెడ్డి, వైయస్సార్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు.

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోటోలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,చావా. రామకృష్ణ బీసీ సెల్ అధ్యక్షుడు పాండురంగారావు,శీలం శ్రీనివాసరెడ్డి.కంచర్ల వెంకట నరసయ్య, కడియం శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, యన్నం పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు, రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటే ఇదేనా..?




**మండలంలో యూరియా కోసం రైతన్నల అవస్థలు**

**యూరియా కొరత లేదని కట్టుకథలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు**

**డైవర్షన్ పాలిటిక్స్ తో రాష్ట్రప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ ప్రభుత్వం**

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు మండలాల గ్రామపంచాయితీల నందు ఎరువుల కొరతతో తెల్లవారుజామున మూడుగంటల నుండి చెప్పుల వరుసలలో రైతన్నలు పడుతున్న అవస్థలను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్ మంగళవారం పరిశీలించారు. యూరియా దొరకక రైతన్నలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో యూరియా లైన్లలో చెప్పులు దర్శనమిస్తున్నాయనీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దాదాపు ఎన్నోరోజులుగా యూరియా దొరకక రైతన్నలు అవస్థలు పడుతుంటే రాష్ట్రప్రజల దృష్టిని మరల్చడానికి సిబిఐ ఎంక్వయిరీ అంటూ మరో కొత్తకథని తెరమీదకి తీసుకొని వచ్చారని అధికారంలోకి వచ్చిన నాటి నుండి డైవర్షన్ పాలిటిక్స్ తప్ప డైరెక్షన్ పాలిటిక్స్ లేవని దుయ్యబట్టారు. నేడు రాష్ట్రంలో రైతులు యూరియా దొరకక లైన్లో నిల్చడానికి ఓపిక లేక చెప్పులని ఆధార కార్డులని లైన్లో ఉంచుతున్నారని ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో కాంగ్రెస్ పార్టీ పాలనను ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలనను గుర్తుచేసేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ప్రజలకు ఏవిధంగా అయితే ఆనాటి రోజులు తెస్తానని మాట ఇచ్చాడో నిజంగానే తెచ్చి చూపించిన ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం యూరియా కూడా దొరకని దౌర్భాగ్య స్థితిలో దుర్భరంగా రైతన్న పరిస్థితి మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సొసైటీలలో యూరియా అందుబాటులో ఉందో లేదో కూడా చూసుకొనివిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల పరిపాలన ఉందని, కాంగ్రెస్ నాయకులు యూరియాను దళారులకు అప్పగిస్తూ రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా యూరియా పంపిణీ జరగాలని హరిప్రియ డిమాండ్ చేశారు. ఆనాడు కేసీఆర్ హయాంలో పంటసాగుకు రెండునెలల ముందుగానే సరిపడా యూరియా అందుబాటులో ఉండేదని నేడు ఎందుకు అందుబాటులో ఉండదని దీనిపై స్థానిక ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అసలు నియోజకవర్గంలో యూరియా సమస్య లేదని కట్టుకథలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు ఇల్లందు నియోజకవర్గంలో క్యూలైన్లో చెప్పులు దర్శనమిస్తుంటే ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు తెరవాలని సరిపడా యూరియా రైతులకు అందుబాటులో ఉంచి వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలవాలని హరిప్రియ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల పార్టీ కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, మాజీ వైస్ ఎంపీపీ ప్రమోద్, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ బానోత్ రమేష్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండారి శీను, మాజీ కో ఆప్షన్ సభ్యులు గాజీ, ఇల్లందు మండలం సోషల్ మీడియా సురేష్ నాయక్, హుస్సేన్ నాయక్, సూత్రం సమ్మయ్య, ఆంజనేయులు, మంగీలాల్, వీరన్న, కునుసోత్ రమేష్, రచ్చ జ్యోతి, బాబు, యాకయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించలేని సీఎం రేవంత్ రెడ్డి

**తక్షణమే రాజీనామా చేయాలి**

**కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** రైతులు నాట్లు వేసుకొని గత నెల15 రోజులుగా పొలాలకు యూరియా వేసుకుందామని యూరియా బస్తాల కోసం సొసైటీ కార్యాలయాల వద్దకు వెళితే యూరియా ఉండటం లేదు. పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్ద గత నెల రోజులుగా వందలాది మంది రైతులు యూరియా కోసం ప్రతిరోజు పడిగాపులు కాస్తున్న యూరియా దొరకడం లేదు. ఈ పరిస్థితిని చూసి పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కోసం సొసైటీ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి ఏవో శంభో శంకర్ ను యూరియా అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాని ఉద్దేశించి పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ గతంలో 2014 నుండి 2023 వరకు తెలంగాణను పరిపాలించినటువంటి కేసీఆర్ రైతులకు ఏనాడు కూడా యూరియా కొరత లేకుండా చూశారని, కేసీఆర్ ముందు చూపుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఏప్రిల్, మే నెలలో యూరియా కేటాయింపులు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని ఢిల్లీకి పంపించి మన రాష్ట్రానికి కేటాయించే యూరియానే కాకుండా ఇతర రాష్ట్రాలకు కేటాయించే యూరియాను తీసుకొనటువంటి రాష్ట్రాలకు సంబంధించిన కోటాను కూడా మన మన రాష్ట్రానికి తెప్పించడం వలన గత పది సంవత్సరాలు యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా అందించడం కెసిఆర్ కే సాధ్యపడినదని, కానీ 2023 లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ముందు చూపు లేకపోవడం తను ఎక్కడ సీఎం పీఠం నుండి లేస్తే ఆ పీఠం కోసం కాచుకున్న మంత్రులు ఎక్కడ లాక్కుంటారోననే భయంతో రాష్ట్ర పరిపాలన, రైతులను గాలికి వదిలివేసి తన పీఠం కాపాడుకోవడానికి ఢిల్లీకి ప్రదక్షిణలు చేస్తూ రైతులకు సరిపడా యూరియాను అందించడం లేదని, గతంలో 2004 నుండి 2014 వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు అరిగోశపడ్డారని, ఆ కాలంలో యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద బారులు తీరి, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురు చూసేవారని, ఖమ్మంలో యూరియా అడిగిన రైతులపై కాల్పులు జరిపి జైల్లో పెట్టారని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సుఖంగా ఉన్నటువంటి రైతులను మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సరిపడా ఏరియా తీసుకువచ్చి సరఫరా చేయాలని, లేని పక్షంలో సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని, రైతులకు యూరియా సరఫరా చేయకుండా వారిని ఇలాగే గోసపెడితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయాలు, అగ్రికల్చర్ అధికారుల కార్యాలయాలు ముట్టడించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్, కాలేరు సింధుతపస్వి, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజల ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, మహమ్మద్ నయీమ్, కందుకూరి నరేష్, కందుకూరి సునీత, అజ్మీరా ముఖేష్, దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, షేక్ షరీఫ్, యాంగ్రాతి రాజేష్, వరపర్ల జీవన్, ఆర్ అభి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట పట్టణంలో పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం చేశారు. ఓల్డ్ ఎంపీడీవో కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. రక్తదాన కార్యక్రమంలో 56 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో,పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్షులు ,డేగల రామచంద్ర రావు, మండల అధ్యక్షుడు ఇస్లావత్ వినోద్, పట్టిన అధ్యక్షుడు,దామెర అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ, డాక్టర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ భద్రాచలం శ్రీనివాస్ ప్రేమ్, శ్రీను, ఆనంద్, స్వామి,సాయి ,కుమార్ స్వామి, పవన్ కళ్యాణ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం గారు... మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించండి

**మీ రాకతోనైనా సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకుంటున్నాం**

**సిపిఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు**



**చండ్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)–** చండ్రుగొండ మండలానికి వస్తున్న సీఎం మండలంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెద్దిని వేణు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండ్రుగొండ మండలానికి తొలిసారిగా వస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి లింకు కెనాల్ ద్వారా చెరువులను నింపాలని, అలాగే ఎన్నోఏళ్లుగా పెండింగ్లో ఉన్న సాదా బైనామా సమస్యలు పరిష్కరించాలని,మండల కేంద్రంలో రైతులకు ఉపయోగకరంగా పత్తి మార్కెట్ ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మండల కేంద్రంలో ఇంటర్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వాసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మీ రాకతో ఈ సమస్యలను పరిష్కారం అవుతాయని మండల ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని కావున ఈ సమస్యల్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు రాముడుగు వెంకటాచారి, భద్ర రావు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై కాంగ్రెస్ అక్రమ కేసులు

**బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి కక్షపూరితంగా ఆ కేసులను సిబిఐ ఎంక్వైరీ కి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై తిరంగు బాటంగా మంగళవారం మండల కేంద్రంలో మండలం అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపి ధర్నా చేయడం జరిగినది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తామరక రామారావు ఆదేశాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ ఎస్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు పిలుపు మేరకు ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోరం చంద్రశేఖర్, తాడూరు రజాక్, మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, పొదిలి వెంకటాచలం, గోన సురేష్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, బిఆర్ఎస్ మండల నాయకులు కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడియా వెంకటేష్, బట్టు హుస్సేన్, బుక్య హుస్సేన్, తరాల మల్లేష్, తరాల దాము తరాల మహేష్, జక్కుల శ్రీనివాస్ మేకల కోటేశ్వరరావు, నాగేందర్, మాలోత్ రాజీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో 8న జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**తెలంగాణ బచావో మూమెంట్ కమిటీ సభ్యులు మోదుగు. జోగారావు**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – హైదరాబాద్ లో 8న జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బచావో మూమెంట్ కమిటీ సభ్యులు: మోదుగు. జోగారావు కోరారు.మండలంలోని రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని మిలిటరీ కాలనీలో తెలంగాణ మూమెంట్ కమిటీ సభ్యులు మోదుగు జోగారావు మంగళవారం ముఖ్యనాయకులతో సమావేశమై మాట్లాడారు. తెలంగాణ బచావో మూమెంట్ వ్యవస్థాపకులు డా. పిడమర్తి.రవి నాయకత్వంలో "మర్వాడి గో బ్యాక్" పై ఈ నెల 8న హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని, తెలంగాణ లోకల్ వ్యాపారస్తులు, మర్వాడిల వలన నష్ట పోతు, ఇబ్బంది పడుతున్న చిన్న వ్యాపారస్తులు, మేధావులు, ఉద్యమకారులు, తెలంగాణ బచావో మూమెంట్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జి.కుమార్,కె. వెంకన్న,బి.ఆనంద్ తదితరులు పాలుగోన్నారు.

# పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి : న్యూడెమోక్రసీ



**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)** – ఏజెన్సీ దుమ్ముగూడెం, చర్ల మండలాలలో ఆరుగాలం కష్టపడి గిరిజన రైతులు వేసుకున్న పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సాగు లో ఉన్న భూముల కు పట్టాలు అందజేయాలని డిమాండ్తో ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంట పత్తి మొక్కలతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం, రైతులు వేసిన పత్తి పంటలను ధ్వంజం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని, ఐటీడీఏ పీవో రాహుల్ కు వినతిపత్రం అందించారు.అనంతరం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ లు ప్రసంగించారు.చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగా గట్టోరుగట్టు, మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది గిరిజన రైతులు వ్యవసాయ సాగు చేసుకుంటున్న భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ ఆరుగాలము కష్టపడి రైతులు వేసిన పంటలను ధ్వంసం చేసి ఆదివాసి రైతులకు నష్టం కలిగించారని, ఈ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని, ప్రశ్నించారు. అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట లను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని, దీనితో అప్పులు తెచ్చి, భార్యల పుస్తెలు పెట్టుబడి పెట్టిన పెట్టుబడి పెట్టిన షావుకారులకు తాకట్టు పెట్టి పంట వేసి న రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడితే సావే శరణ్యమని రోదించారు. కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా, వాల్టా లాంటి గిరిజనచట్టాల ను అధికారులు నిర్వీర్యం చేసి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీలో గిరిజనులపై హుకుం జారీ చేస్తున్న ఫారెస్ట్ అధికారుల పై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని ముక్తకంఠంతో రైతులు ఐటీడీ అధికారికి వినయించుకున్నారు.ఈ నేపథ్యంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి,రాహుల్ గిరిజనుల సాగుభూముల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం, కొండవనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య, మట్ల నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా , నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ సుంకాల నుండి దేశాన్ని రక్షించుకుందాం




**అమెరికా సుంకాల ప్రభావమ్ భారత్‌లోని పలు రంగాలపై పెను ప్రభావం పడుతుంది**

**అమెరికా సామ్రాజ్య వాదాన్ని తీవ్రంగా ఖండిద్దాం**

**కె బ్రహ్మచారి సిఐటియు జిల్లా అధ్యక్షులు పిలుపు**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – ట్రంప్ సుంకాలతో దేశాన్ని రక్షించుకుందామని, సుంకాల ఫలితం పలు రంగాలపై పెను ప్రభావం పడుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి అన్నారు. సీఐటీయూ పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ కె సత్య అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి మాట్లాడుతూలి రానున్న రోజుల్లో అమెరికా భారత దేశం పై విధించిన 50% సుంకాల ప్రభావం ఐటీ, ఫార్మా రంగాలపై చూపనుందని,ఫార్మాకు రంగానికి కేంద్రమైన ఇండియాపై యూఎస్ అదనపు సుంకాలను విధించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు రష్యా చమురును కొనుగోలు చేస్తున్నారనే సాకుతో ఇండియాపై అదనపు సుంకాలు వేయడం దారుణమననికోసం అమెరికా సుంకాల కారణంగా దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి పెను నష్టం వాటిల్లనుందని అన్నారు.ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని, ఆయా ఉత్పత్తులపై ఎంతమేర సుంకాల విధించారో ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అమెరికా టారిఫ్‌లకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై, పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఇండియా పై అదనపు సుంకాలను విధించడాన్ని ఖండిస్తున్నామన్నారు.గత సంవత్సరమ్ అక్టోబర్ నుండి గాజా,పాలస్తీనా లపై అమెరికా సహకారం తో ఇజ్రాయిల్ భీకర దాడి చేస్తున్నదని, దాదాపు 65 వేల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు.పసి పిల్లలను కూడా చూడకుండా తిండి లేకుండా మాడ్చి చంపుతున్నారని అన్నారు.మానవ హననం జరుగుతుందని అన్నారు.అమెరికా సామ్రాజ్య వాద దాహం తీరదం లేదని అన్నారు.ఇజ్రాయిల్,ఇరాన్ యుద్ధంలో ఒక నీతిని,రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఒక నీతిని,గాజా,ఇజ్రాయిల్ యుద్ధం లో ఒక నీతి ని ప్రదర్శిస్తూ ప్రపంచ పోలీస్ పెత్తనాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోషిస్తున్నాడని అన్నారు.అమెరికా విధించిన సుంకాలపై భారత దేశ ప్రధాని ధైర్యం చేసి ఒక్క మాట మాట్లాడటం లేదని అన్నారు.భారత దేశ 145 కోట్ల ప్రజల కోసం,వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం,కార్మికుల ఉపాధి కోసం భారత ప్రభుత్వం చైనా,మెక్సికో మాదిరిగా గట్టిగా ధైర్యంగా అమెరికాకి వ్యతిరేఖంగా పోరాడాలని అన్నారు. ఇటువంటి పోరాటామ్ లో ప్రజలు కూడా కలసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు గుర్రం రాములు, రాజేష్, కురుమయ్య, శ్రీను, రాములు, రవీందర్, నాగమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలను తక్కువ చేసి మాట్లాడితే చూస్తూ ఊరుకోం...

**తురక కాస కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బాదుషా**

**తిప్పనపల్లి కాంగ్రెస్ కార్యకర్త తీరుపట్ల ముస్లిం సంఘాలు ఆగ్రహం**



**చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)**– ముస్లింలను తక్కువ చేసి మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తురక కాస కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బాదుషా హెచ్చరించారు. ఇటీవల తిప్పనపల్లి గ్రామంలో కొంతమంది నిరుపేద ముస్లిం మహిళలు తమకు ఇందిరమ్మ ఇళ్ల డబ్బులు ఇస్తేనే ఇస్తారా..? అంటూ నిరసన కార్యక్రమం చేపడితే ఆ కార్యక్రమాన్ని చిత్రీకరించిన తెలంగాణ కేసరి రిపోర్టర్ పై ఎస్కే జాఫర్ పై తిప్పనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనుచిత, అసత్య ఆరోపణలు, చేశారని. దీనిని తురక కాస కార్మిక సంక్షేమ సంఘం, ముస్లిం సంఘాల తరపు నుండి తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. అదే రోజు ఏడు పత్రికల్లో వార్తలు వచ్చాయని. అవి అన్ని వదిలేసి కేవలం ఒక ముస్లిం రిపోర్టర్ జాఫర్ పై అసత్య ప్రచారాలు చేయటం ఏంటన్నారు. ముస్లిం మహిళలు తిన్న తినకపోయినా ఇంట్లోనే ఉంటారని వారికి జరుగుతున్న అన్యాయాన్ని మీడియా ముఖంగా తెలియజేశారని. ఆ విషయాన్ని వారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించాల్సింది పోయి. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లే ఉంది మీ వ్యవహారం. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తి వెంటనే బహిరంగంగా జర్నలిస్టుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ముస్లిం సంఘాలను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ నేతల తీరును ఎండగడతామన్నారు.

# నేడు జరిగే ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– నేడు జరిగే చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు మంగళవారంలో పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు, మేధావులు విజయవంతం చేయాలని కోరారు. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తుందని, కనీసం విద్యారంగ సమస్యలు,పరిష్కరించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అద్దె భవనంలో ఉంటున్న గురుకుల పాఠశాలకు, సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ,ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ పోస్ట్ భర్తీ చేయాలని, ప్రతి కళాశాలలో మిల్లర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ,విద్యార్థులకు సరిపడా వాష్రూమ్స్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ,సమస్యలు పరిష్కరించాలని ,నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సొంత భవనం ప్రారంభించాలని, హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు, సుమారుగా 6 నెలల నుంచి మెస్ బిల్లు విడుదల చేయక ,విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించాలని ,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు ,ఎమ్మెల్యే, ఎంపీ ,మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రవళి ,స్వప్న, మౌనిక ,సరిత, స్రవంతి ,జాహ్నవి ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి

**వైఎస్సార్ హయాంలో సంక్షేమంలో దేశంలోనే నంబర్ వన్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్**

**పేదప్రజల ఆశాజ్యోతి వైఎస్సార్**

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు తొలుతగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య క్యాంపు కార్యాలయం నందు వైయస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా నిర్వహించడం జరిగింది. జగదంబ సెంటర్లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని సుమారు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, బడుగుబలహీన వర్గాలని ఎంతోమంది ప్రజలని మమేకం చేసుకొని వారికి కావలసిన అవసరాలను గమనించి రైతులకు ఉచిత కరెంటు, రైతులకు సబ్సిడీ ఎరువులు, విద్యార్థులకు ఉచితవిద్య, పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితవైద్యాన్ని అందించడంతోపాటు మహిళలకు పావలా వడ్డీలేని రుణాలు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్స్, ఏకకాలంలో 21ప్రాజెక్టు నిర్మించి పేదల కళ్యాణలక్ష్మి లాంటి బృహత్తర కార్యక్రమాలను ఎన్నోచేపట్టి పెదప్రజల పెన్నిధిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులిసైదులు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరీ, పట్టణ కార్యదర్శి జాఫర్, మున్సిపల్ మాజీ చైర్మన్ యదలపల్లి అనసూర్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాసరావు, హరిహరక్షేత్రం ఆలయకమిటీ చైర్మన్ గందె సదానందం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు ఇమామ్, కల్లెం కోటిరెడ్డి, కొక్కు నాగేశ్వరరావు, సైదామియా, కమలమ్మ, చెంచమ్మ, సరోజ, వచ్చా వెంకన్న, మాజీ వార్డు కౌన్సిలర్ పత్తిస్వప్న, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మణ్, ఎండి.ఇబ్రహీం, బీసీసెల్ నాయకులు శంకర్, గుండంపల్లి సతీష్, రాజేందర్, ఆటో వెంకన్న, వెంకటనారాయణ, వాసుదేవ్, మల్లేశ్వరి, చెన్నమల రామకృష్ణ, గిరి, ఎస్కే సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డివర్ధంతి





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండల బోడ్ రోడ్డు సెంటర్లో వైయస్సార్ సిపి మాజీ మండల అధ్యక్షులు భూక్యా. బాలాజీ, అంతోటి రాకేష్ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా మంగళవారం నివాళులర్పించారు. అనంతరం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా. బాలాజీ, అంతోటి రాకేష్ ,వెంకన్న, బద్రు, పోలేపొంగు బాబు, రవి, అజ్మీర రాజేష్, బాదావత్ రమేష్, జాటోతు బిచ్చ, మొతిరం, రాములు, కోటియా, గుగులోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ ఏసీ వీరాస్వామి



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో కాకతీయ కాలంనాటి అతి పురాతనమైన ఆలయం పునర్నిర్మాణము శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుచున్న గుడిపాడులోని ఆలయ పునర్నిర్మాణ పనులను మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మేడారం ఈవో వీరస్వామి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో అద్భుత దివ్య పుణ్య క్షేత్రంగా రాబోయే రోజులు ప్రసిద్ది చెందుతుందని మారుమూల ప్రాంతంలో పురాతన చరిత్ర కలిగిన ఆలయాన్ని నిర్మించడం అనేది చాలా గొప్ప విషయమన్నారు. భద్రాద్రి జిల్లా చిన్న తిరుపతిగా రూపుదిద్దుకొని సకల సౌకర్యాలతో స్వామివారి భక్తుల కోరికలు తీర్చే విధంగా స్వామి వారి పూజలు అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ నుండి తమ వంతు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని అసిస్టెంట్ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి ఈవో రజనీకుమారి, జిఎస్ఎస్ రాష్ట్ర యువజన అరేం ప్రశాంత్, గుడి కాంట్రాక్టర్ అప్పారావు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకై శ్రమించిన మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకై నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి వై ఎస్ ఆర్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ స్వర్గీయ వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం పాల్వంచ బస్ స్టాండ్ సెంటర్ లోని వై ఎస్ ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బ్యాంకుల అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల కష్టాలను చూసి ఒకే దఫా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయించిన మహోన్నత వ్యక్తి వై ఎస్ ఆర్అని కొనియాడారు. వైద్య చికిత్స కోసం రెండు లక్షల ఆరోగ్యశ్రీ పథకం, పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజుల రీయంబర్సెమెంట్ వంటి పథకాలు చేపట్టిన మహనీయుడున్నారు. వైఎస్ఆర్ ఆశయాల కనుగుణంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పేద ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు.

# పాల్వంచ అర్చకునికి నంది అవార్డ్

**పురోహిత వైదిక రత్న బిరుదుతో సత్కారం**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పాత పాల్వంచ జ్యోతి నగర్ లో వెలసిన శ్రీ కనక దుర్గా సమేత అభయాంజనేయ స్వామి ఆలయంలో 12 యేండ్లుగా అర్చకునిగా సేవలందిస్తున్న మారుతి తులసి భార్గవ్ శర్మకు ఆదివారం హైదరాబాద్ లో ఆదర్శ కళా నిలయం వారు నంది అవార్డు, పురోహిత వైదిక రత్న బిరుదుతో ఘనంగా సత్కరించి సన్మానించారు. తెలంగాణా రాష్ట్రం లోని వివిధ రంగాల్లో కళాకారులు కూచిపుడి, భరతనాట్యం, పురోహిత్యంలో విశేష సేవలందించిన వ్యక్తులకు నంది అవార్డులు, బిరుదులతో సత్కరించడం ఆనవాయితీగా వస్తుంది. తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన ఆదర్శ నిలయం డైరెక్టర్ చేరాల లలిత, అధ్యక్షుడు చేరాల ప్రకాష్,దేవజ్ఞ శర్మ,కే. వీ. ఆర్. శాస్త్రి చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న మారుతి తులసి భార్గవ్ శర్మ మాట్లాడుతూ శ్రీ కనకదుర్గా ఆలయంలోని అమ్మ వారికి గత ఐదు సంవత్సరాల నుండి దసరా ఉత్సవాల్లో నిర్వహిస్తున్న అలంకారానికి, ఆలయంలో చేసిన సేవలకు ఈ నంది,అవార్డ్,బిరుదు రావడం ఆనందంగా ఉందని, అమ్మవారు తనకు అందించిన గొప్ప పురష్కారంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేసారు. ఇతనితో పాటు తెలంగాణా రాష్ట్రం లోని కూచిపుడి, భరతనాట్యం లో సేవలందించిన తొమ్మిది మంది కళాకారులకు ఈ పురస్కారాలు అందించడం విశేషం.

# ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్

**ప్రజలకు ఇచ్చినమాట నిలుపుకున్న తర్వాతే సీఎం జిల్లా పర్యటనకు రావాలి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డిమాండ్**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజాపాలన పేరుతో గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసినందుకు ప్రజలకు ఇచ్చినమాట నిలుపుకున్న తర్వాతే ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రావాలని ప్రజలపక్షాన డిమాండ్ చేస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను జిల్లా బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన మహిళలకు తులం బంగారం, ?మహిళలకు రూ .2500లు, ?విద్యార్థినిలకు స్కూటీలు, ?రూ 4వేలు ఆసరాపింఛన్లు, ?కౌలు రైతులకు రూ 15వేలు ?రైతు కూలీలకు రూ 12వేలు ?24 గంటల ఉచిత కరెంట్, ?రైతు పండించిన పంటలకు రూ 500 బోనస్, రైతులకు యూరియా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, యువజన డిక్లరేషన్ రూ 50 వేల నుండి రూ 5 లక్షల నగదు అమలు కాలేదన్నారు. అదేవిధంగా బీసీ లకు 42 % రిజర్వేషన్, ?తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇండ్ల స్థలం, ?జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీళ్ళు, ?ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు బిల్లులు జిల్లాలో రూ 25 కోట్లు ,విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్ లు ,?పోడు భూముల పట్టాలు, ?జిల్లా రైతులకు రెండులక్షల పూర్తి రుణమాఫీ, ?పూర్తీగా జిల్లా రైతులకు రైతుభరోసా ,జిల్లాపోలీసులకు రావలసిన సరెండర్స్ , ట్రావెల్ అలెవెన్స్ బకాయిలు హామీలను అమలు చేయలేదన్నారు. 420 హామీలలో ఇవి కొన్ని మాత్రమేనని .. ఎన్నికల సమయంలో కేవలం అధికార కాంక్షతో ఇష్టం వచ్చినట్లు దొంగ హామీలు ఇచ్చి ఒడ్డున పడ్డాక తెడ్డు చూపించినందుకు నిరసనగా జిల్లా ప్రజలు ఎవరూ పాల్గొనవద్దని పిలుపునిచ్చారు. ఒకవేళ మాయమాటలకు మళ్ళీ మోసపోయి పాల్గొన్న నిరుపేదలు కాళీ యూరియా బస్తాను నెత్తిన కప్పుకొని జై కెసిఆర్ జై జై తెలంగాణ అని నిరసన తెలపాలని విజ్ఞప్తి చేసారు. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి ప్రజలచేత శభాష్ అనిపించుకుని జిల్లా పర్యటనకు రావాలని డిమాండ్ చేసారు.

# అన్నప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించిన కోనేరు సత్యనారాయణ



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని వినాయక మండపాల వద్ద పూజలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)పాల్గొని పూసలు నిర్వహించి అన్న ప్రసాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆడ, మగ, కుల, మత, బేదాలు అనేవి లేకుండా అందరూ కలిసి మెలిసి జరుపుకునే గొప్ప పండుగ ఈ నవరాత్రులు బొజ్జ గణపయ్యకి ఘనంగా పూజలు చేసి ఆనందోత్సాహాల నడుమ నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ కొల్లు పద్మ, మాజీ వైస్ చైర్మన్ రావి రాంబాబు, అవదూర్తి రాజేష్, వేణు , రమేష్,శిరీష, విజయలక్ష్మి, పద్మ,స్వప్న, లక్ష్మి, ఐకే సత్యనారాయణ,బావ్ సింగ్,కుమార స్వామి, మహేష్, తదితరులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు,

# టీపిసిసి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**నివాళులర్పించిన కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** టీపిసిసి ఆధ్వర్యంలో కొత్తగూడెం టౌన్ కన్వీనర్ మహమ్మద్ గౌస్ సారథ్యంలో మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల శ్రేయస్సు కోసం వారు అనేక రకాలైనటువంటి విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు వైఎస్సార్ అని తెలిపారు. పేదవాడికి కావలసిన విద్యా, వైద్యాన్నిప్రతి పేదవాడికి అందాలనే సంకల్పంతోనే అనేకమైన సంక్షేమ పథకాలను తీసుకొచ్చి పేదవారి బ్రతుకుల్లో వెలుగు నింపినటువంటి మహనీయుడు డాక్టర్ వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మోతుకూరి ధర్మారావు, సబిదాన్ బచావో సభ్యులు ఏనుగుల అర్జున్ రావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు ఎం ఏ రజాక్, తంగేళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీరాములు, నజీర్,యువజన నాయకులు గద్దం రాజశేఖర్, దావూద్, నయీమ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న తాటి

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోయం సత్యనారాయణ , వాడే నరసింహారావు, సోయం వీరభద్రం, షేక్ లాలు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలి**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** మోసపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రాహుత్వం సింగరేణి ఉద్యోగులను మోసం చేస్తుందని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు జరిగిన కార్మికుల ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సింగరేణి కార్మికుల,కష్టాన్ని పోరాటాలను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడగకుండానే అనేక హక్కులను, సౌకర్యాలను కల్పించారని గుర్తు చేశారు. వారసత్వ ఉద్యోగాలను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రద్దు చేశారని విమర్శించారు. దాదాపు 20 ఏళ్ల పాటు సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలు లేకుండా పోయాయని గుర్తు చేశారు. కేసీఆర్ సింగరేణి కార్మికుల పోరాటాలను గుర్తించి కారుణ్య నియామకాల ద్వారా గడిచిన ఏడేళ్లలో 15000 ఉద్యోగాలు, ఐదు వేలకు పైగా ఎక్స్టర్నల్ ఉద్యోగాలు టిఆర్ఎస్ హయాంలో ఇచ్చారని పేర్కొన్నారు. నేడు సింగరేణి సంస్థలో 40 వేల మంది ఉద్యోగులు పనిచేయడానికి కేసీఆర్ కారణమని కొనియాడారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులను వేలం పాట లేకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నూరు శాతం ఉద్యోగులను అన్ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల ఎదుర్కొంటున్న ప్రధానమైన 14 డిమాండ్లను తక్షణమే పరిష్కరించి కార్మికులను కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,వు మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్,టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య,పర్లపల్లి రవి, వీరభద్రం మాజీ కొత్తగూడెం మేయర్ సీతామహాలక్ష్మి, సింగరేణి 11 డివిజన్ల ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు గడప రాజయ్య నాగెల్లి వెంకటేశ్వర్లు, జాఫర్ హుస్సేన్, నాగెల్లి సాంబయ్య, ఐలి శ్రీనివాస్, వడ్డేపల్లి శంకర్, బండి రమేష్, మేడిపల్లి సంపత్, సదానందం, ధరావత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



**డైరెక్టర్ పాకి డిమాండ్ల మెమోరాండం అందజేత**

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కరించాలని టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ పా' గౌతమ్ పొట్రును కలిసి డైరెక్టర్ పా కి డిమాండ్ల మెమోరాండం అందజేశారు. సింగరేణి వాస్తవ లాభాలను వెల్లడించాలని 35% లాభాల వాటను వెంటనే చెల్లించాలని మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలని ఓవర్ మెల్ల పదోన్నతి చేపట్టాలని ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లను పూర్తిచేయాలని తదితర విషయాలను చర్చించారు.

# కెసిఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**బిఆర్ఎస్ నాయకులు మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి, భూక్య చందు నాయక్**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత 21 నెలలుగా కేసీఆర్, హరీష్ రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు భూక్య చందు నాయక్ తదితరులు మాట్లాడుతూ 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ తెలంగాణను సస్యశ్యామలం చేయాలనే తపనతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడానికి సంకల్పించగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఈ ప్రాజెక్టును కట్టకుండా ఆపాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కేసీఆర్ ను భవిష్యత్ తరాలు మర్చిపోరని కుట్ర, కుయుక్తులు పన్నుతూ ఎలాగైనా ఈ ప్రాజెక్టును కట్టకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతో కోర్టులలో కేసులు వేసినా గాని అవన్నీ లెక్కచేయకుండా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేయడం జీవించుకోలేని కాంగ్రెస్ పార్టీ 2023 లో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఈ 21 నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కేసీఆర్, హరీష్ రావులు లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి 86 వేల కోట్ల రూపాయల ఖర్చు అయితే లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని పిసి గోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు మద్దతుగా కమిషన్ రిపోర్టులు తయారు చేయించుకోవాలని చూసినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు ఈ కేసు సిబిఐకి ఇవ్వడం హాస్యాస్పదమని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎటువంటి అవినీతి జరగలేదని కెసిఆర్, హరీష్ రావులు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ కి కాకపోతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ దర్యాప్తు సంస్థకు అయిన ఈ కేసును అప్పగించవచ్చని, ఈ విషయంలో ఎటువంటి విచారణకైనా సిద్ధమని, ఈ ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, తెలంగాణను పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు బినామీ అని, కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని బూచిగా చూపించి గోదావరి జలాలను తెలంగాణ నుండి ఆంధ్రకు తరలించి బనకచర్ల ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం నిర్మించుకోవడానికి సహకరిస్తున్నాడని, చంద్రబాబుకి గురుదక్షిణ గా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంత రాద్ధాంతం చేస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, మహమ్మద్ నయీమ్, కందుకూరి నరేష్, కందుకూరి సునీత, అజ్మీరా ముఖేష్, దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, షేక్ షరీఫ్, యాంద్రాతి రాజేష్, వరపర్ల జీవన్, ఆర్ అభి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన తాటి





దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)- దమ్మపేట మండలం మందలపల్లి కేజీబీవీ పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ కు ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలలో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థినిలందరికి శు భాకాంక్షలు తెలిపారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజం కాబట్టి గెలిచినా ఓడినా బాధపడవద్దు అన్నారు. విద్యార్థులు చదువులో, ఆటల్లో ముందు ఉండాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి అని తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. మండల పోటీల్లో గెలిచి రేపు జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయికి చేరి తల్లిదండ్రులకు మీ ఊరికి మీ పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. పాఠశాలలో క్రీడలలో నైపుణ్యత కనబర్చిన విద్యార్థులు ఇంకా ముందుకు సాగడానికి నా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుంది అని అన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయండి

### ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించనున్న సీఎం



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)- అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయవంతం చేయాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అత్యధికంగా పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిబద్ధత కలిగి ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఆతిధ్యం ఇస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గం స్థానిక శాసన సభ్యులుజారే ఆదినారాయణ చరిత్రలో నిలిచే విధంగా పరిపాలన చేస్తున్నారన్నారు.ఈ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం, భారీ బహిరంగ సభకు దమ్మపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, సోషల్ మీడియా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువతి,యువకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు , అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌ది

### ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపిన మండల కాంగ్రెస్ కమిటీ

### బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు బీసీ ల పట్ల చిత్తశుద్ధి లేదన్న:మంగీలాల్ నాయక్

### ముఖ్యమంత్రి పర్యటనకు మండల ప్రజలు హాజరు కావాలని పిలుపు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారని పేర్కొన్నారు.కులగణన ద్వారా తేలిన బీసీ ప్రజలు రాజకీయంగా ఎదిగేందుకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలనే సంకల్పంతో అసెంబ్లీ సాక్షిగా బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి ధన్యవాదములు తెలిపారు.దీంతో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచేందుకు బీసీలకు అవకాశం కలిగిందన్నారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని,ఆ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్టీల ద్వారా ప్రకటించాలని సవాల్ విసిరారు.సబ్బండ వర్గాల ప్రజలకు రాజకీయంగా సముచితంగా స్థానం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మంగీలాల్ నాయక్ పేర్కొన్నారు.నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన లో భాగంగా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో పర్యటించనున్నారని,ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల గృహప్రవేశ మహోత్సవ ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికేందుకు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగీలాల్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,నర్వినేని పుల్లారావు,రామిశెట్టి నాగేశ్వరావు, లచ్చునాయక్,తోట శ్రీనివాసరావు,ఆర్కొ నాయుడు, పురస్తపురపు శ్రీను, మోదుగు రామకృష్ణ, వేల్పుల నరసింహారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మెంతుల కృష్ణ,బాబు, లకావత్ రమేష్, మంద కిషోర్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాలలో నిలిచిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి : ఎమ్మెల్యే జారె



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)- అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు, పేదల సంక్షేమం, పట్ల వారు అందించిన ప్రోత్సాహం ఆరోగ్య శ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేసాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు.

## పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి!

### పోడు భూములలో పంటలపై ఫారెస్ట్ అధికారులు దాడులను ఖండించండి!

### కల్లూరి కిషోర్ (సిపిఐ ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో ఉల్వనూరు బంజర గ్రామానికి చెందిన గిరిజన పేద రైతులు సాగు చేసుకుంటున్న మూడు భూములలో వేసిన పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన రైతులను పరామర్శించి ఆ పంటలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కల్లూరి కిషోర్ (సిపిఐ ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్కొన్నారు . ఈ ప్రాంతంలో గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్న పత్తి పంటను మందిరకాలపాడు, ఉల్వనూరు బంజర గ్రామాల్లోని పత్తి పంటను సంసం చేయడం సరే ఇది కాదు అన్నారు. 2005లో అటవీ హక్కుల చట్టప్రకారం పోడు భూములకు పట్టాలు పొంది సాగు చేసుకుంటున్న గిరిజన పేద రైతులు పై దాడులు ఆపాలన్నారు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన ఈ ప్రభుత్వాలు ఫారెస్ట్ అధికారులను విసిగొలుపుతూ గ్రామాలలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. పొట్టకూటి కోసం ఒక ఎకరం రెండెకరాలు పోడిని నరక్కొని సాగు చేసుకుంటున్న సన్న, చిన్న కారు రైతులను ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులను ఉసిగొల్పి వారి పంటలను ధ్వంసం చేయడమే కాకుండా అనేక కేసులు పెట్టి జైలపాలు చేస్తున్నారన్నారు. ఒకపక్క గిరిజనుల సంక్షేమం కోసమే 1)70 యాక్ట్, పీసా చట్టం లాంటి కఠినమైన చట్టాలు ఉన్న గిరిజనేతరులైన బడా భూస్వాములకు, పెట్టుబడిదారులకు ఏజెన్సీ ఏరియాలో అనేక భూములను కొల్లగొట్టి రియల్ ఎస్టేట్ పేరుతో వ్యాపారం సాగిస్తున్న, మైనింగ్ పేరుతో విధ్వంసం చేస్తూ గుట్టలను మాయం చేస్తున్న ఇవేవీ కళ్లకు కనపడినట్టుగా అధికార యంత్రాంగం, ఫారెస్ట్ యంత్రాంగం వ్యవహరిస్తుందన్నారు ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న గిరిజనులకు రక్షణగా రాజ్యాంగం కల్పించిన హక్కులను, చట్టాలను తూట్లు పోడిచి బడా కార్పొరేట్ కంపెనీలకు ఏజెన్సీ ప్రాంతాన్ని ధారధతం చేస్తున్నరన్నారూ. ఒకపక్క రైతాంగం సాగు చేసుకున్నటువంటి పంటలకు యూరియా కట్టల కోసం రోజుల తరబడి క్యూ లైన్ లో నిలుచున్న సరైన సమయంలో ఎరువులు పురుగు మందులు అందించడంలో దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వ ఇవ్వడం.లేదు అన్న సాకుతో రైతన్న మోసం చేస్తుందన్నారు. ఇప్పటికే రైతులు లక్షల రూపాయల అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటవేసి అది చేతికి వచ్చే సమయంలో ఉన్న పత్తి చేను ధ్వంసం చేయడం వల్ల ఆ రైతులు ఆర్థిక ఇబ్బందులతో సతమ సతమతమవుతున్నారన్నారు. దాడులు చేస్తున్నటువంటి ఫారెస్ట్ అధికారులను చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో తక్షణమే కలెక్టర్, ఐటీడీఏ పి ఓ జోక్యం కలగజేసుకోవాలని నష్టపోయిన రైతాంగానికి రూ 5 లక్షలు నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు. భవిష్యత్తులో ఫారెస్ట్ అధికారులు ఇలాంటి దాడులు కొనసాగిస్తే సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పాల్వంచ డివిజన్ నాయకులు పూణెం రమేష్, రాయబారపు వెంకటేశ్వర్లు, శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి

### అన్నవరపు సత్యనారాయణ డిమాండ్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలో యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం జిల్లా పర్యటనలో స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు.మంగళవారం పాల్వంచ సొసైటీ ఆఫీస్ వద్ద రైతులు పెద్ద ఎత్తున యూరియా కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీనిని నివారించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. రోజుల తరబడి యూరియా కోసం రైతులు సొసైటీ ఆఫీస్ చుట్టూ తిరిగి పడి కాపులు కాస్తున్నారని ఆయన అన్నారు. ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకాలతో తెల్లవారుజామున నుండి క్యూలైన్ లో నిలబడితే రెండు బస్తాల యూరియా కూడా అధికారులు ఇచ్చే పరిస్థితి లేదని ఆయన అన్నారు సొసైటీ కి 10 టన్నుల కంటే ఎక్కువ సరఫరా ప్రభుత్వం చేయట్లేదని ఆయన తెలిపారు నేడు దాన్యం పత్తి మిర్చి పంటలు రైతులు వేస్తున్నారని వారికి ఏరియా చాలా అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు యూరియా పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తో కొట్లాడైనా రైతులని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిధి అని ఆయన అన్నారు అవసరమైతే రాష్ట్రంలో రైతుల తరఫున ఢిల్లీలో ఆందోళన చేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధపడాలని ఆయన తెలిపారు దీనిపై రేపు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనలో స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు నాయకులు తులసి రామ్ నిరంజన్ సత్యనారాయణ వెంకటయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.